# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 45, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం -04 - మే - 2025


## ఆస్ట్రేలియా ఎన్నికల్లో మళ్లీ ఆంథోనీ అల్బనీస్‌దే విజయం.!




న్యూఢిల్లీ : ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోని అల్బనీస్‌కి చెందిన లెఫ్ట్ భావజాలం కలిగిన లేబర్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తుందని స్థానిక మీడియా అంచనా వేస్తోంది. శనివారం సార్వత్రిక ఎన్నికల్లో విజయం దిశగా అల్బనీస్ పార్టీ వెళ ‍్తున్నట్లు మీడియా సంస్థలు తెలిపాయి. తదుపరి పార్లమెంట్‌లో లేబర్ పార్టీ మిగతా..2లో

## రోజుకు 12 గంటలు పబ్‌జీ గేమింగ్.. 19 ఏళ్ల యువకుడికి "పక్షవాతం"



న్యూఢిల్లీ :: మొబైల్, ట్యాబ్‌లలో ఆన్‌లైన్ గేమింగ్‌కి బానిసలుగా మారుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా పిల్లలు, టీనేజ్ యువత ఈ పబ్‌జీ వంటి గేమ్స్‌కి అడిక్ట్ అవుతున్నారు.ఇలా, గేమింగ్ వ్యసనం వల్ల ఎంతటి అనర్థాలు వస్తాయో, ఢిల్లీలోని 19 ఏళ్ల యువకుడి ఘటన చూస్తే అందరికి అర్థమవుతుంది. మిగతా..2లో

## పాకిస్తాన్ కు భారత్ మరో షాక్

### - అన్ని రకాల మెయిల్ సర్వీసులు నిలిపివేత - ఒక్క వస్తువూ రాదు !



న్యూఢిల్లీ : పాకిస్తాన్ నుండి వాయు, ఉపరితల మార్గాల ద్వారా వచ్చే అన్ని రకాల ఇన్‌బౌండ్ మెయిల్ , పార్శిళ్ల మార్పిడిని నిలిపివేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ శనివారం ఈ మేరకు నోటీసు జారీ చేసింది. పాకిస్తాన్ హ్యాకర్లు భారతీయ వెబ్ సైట్‌లను లక్ష్యంగా చేసుకున్నారు మిగతా..2లో

## అమరావతి అంటే వైసీపీకి కడుపు మంట..!

## వాళ్లు రాజధానిగా గుర్తించాల్సిన పనిలేదు..

- రాజధాని పునఃప్రారంభ పనులు గొప్పగా మొదలయ్యాయి
- సభలో సీఎం చంద్రబాబు నాయుడు పనితీరుపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు
- గత పాలకులు అమరావతి ప్రాధాన్యతను అవసరాన్ని ఇప్పటికైనా గుర్తించాలి
- మరోవైపు.. అమరావతికి చట్ట బద్దత కల్పించే అంశంపై కూటమి ప్రభుత్వం చర్యలు



అమరావతి : ఏపీ రాజధాని అమరావతి అంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కడుపు మంట అంటూ ఫైర్ అయ్యారు మంత్రి కొలుసు పార్థసారథి.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన.. అమరావతి రీలాంచ్ కార్యక్రమంపై స్పందిస్తూ.. మిగతా..2లో

## కేంద్ర కులగణన ప్రకటనపై భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న తాజా నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయానికి నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని మల్లన్నపాలెం గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిగా కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మిగతా..2లో

# చంద్రబాబు గారూ.. ఇది ధర్మమేనా..

# రైతులను నమ్మించి మోసం చేశారు

### మద్దతు ధర కోసం రైతుల ఆందోళన.. సీఎం చంద్రబాబుకి జగన్ రిక్వెస్ట్!

- నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు
- జనాభాలో 60 శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం
- కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యం చేసు
- మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3 వేల కోట్లు పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు ఖర్చు చేశాం




అమరావతి : రాష్ట్రంలో కనీస మద్దతు ధరలు లభించక రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడును సీఎం చంద్రబాబు పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టుబడులూ రాక

రాష్ట్రంలో మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరుశెనగ, టమోటా, అరటి, చీని, పొగాకు.. ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదని.. వైసీపీ చీఫ్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రామాలతో రైతులను నిలువునా మోసం చేస్తున్నారు.. ఇది న్యాయమేనా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు.. మీరు, మీ మంత్రులు, అధికార యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ధర్మమేనా? అని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ప్రశ్నించారు.

## విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడానికి ఒడిశా గవర్నర్ సూపర్ ఐడియా..!



న్యూఢిల్లీ : విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడానికి ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు ఓ అదిరిపోయే ఐడియా చెప్పారు.. ముడి చమురు దిగుమతిని తగ్గించాలని సూచించారు..విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడానికి పునరుత్పాదక శక్తి వైపుకు అడుగులు వేయాలన్నారు.. సాంప్రదాయ ఇంధన వనరుల నుండి పునరుత్పాదక ప్రత్యామ్నాయాలకు మారాలని.. అప్పుడే విదేశీ మారక ద్రవ్యాన్ని మిగతా..2లో

## అమరావతి పనులపై నారాయణ కీలక వ్యాఖ్యలు.. ఆ బాధ్యత మోడీదే..!




అమరావతి : అమరావతి రీలాంచ్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ.. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పది సంవత్సరాలకు రాజధాని నిర్మాణానికి పునాదిరాయి వేశారు.. అయితే, గత ఐదు సంవత్సరాలు అమరావతి పనులు ఆగిపోయినందుకు ప్రధాని నరేంద్ర మోడీయే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.. దేశంలో కొత్త రాజధాని మిగతా..2లో

# సీఎం రేవంత్ చేతిలో

# ఎమ్మెల్యేల ప్రోగ్రెస్ రిపోర్ట్.. వాట్స్ నెక్ట్స్ ...?

### రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్నీ చేశాం.. మీ తరపున ఏమేం చేశారో చెప్పండి




- కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ప్రజా వ్యతిరేకత పెరిగిందనే ప్రచారం జరుగుతోంది
- అర్హులకు ఉచిత హామీ పథకాలు అందేలా చేసేందుకు ఎంతమేర కసరత్తు చేశారు
- పార్టీ ఎమ్మెల్యేల పనితీరు వివరాలతో కూడిన ప్రోగ్రెస్ రిపోర్టు సీఎం రేవంత్ రెడ్డి వద్దకు
- నియోజకవర్గంలోని డెవలప్‌మెంట్ పనులపై ఫోకస్ పెట్టాలని అలాంటి వారికి సీఎం హితవు
- ప్రోగ్రెస్ రిపోర్టుల వ్యవహారంతో కొందరు అధికార పార్టీ ఎమ్మెల్యేలకు టెన్షన్
- ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు చెందిన ఎమ్మెల్యేల పనితీరును తెలుసుకునేందుకు సీఎం రేవంత్ ప్రాధాన్యత ఇచ్చారు
- జూన్ 2లోగా రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ విడివిడిగా ఈవిధంగా సమావేశాలు

హైదరాబాద్ : : తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనా కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈసందర్భంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల పనితీరు వివరాలతో కూడిన ప్రోగ్రెస్ రిపోర్టు సీఎం రేవంత్ రెడ్డి వద్దకు చేరింది. ప్రజలకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎంతమేర అందుబాటులో ఉన్నారు ? ఉచిత హామీల అమలుపై నియోజకవర్గ స్థాయిలో ఎంతమేర శ్రద్ధ పెట్టారు? అర్హులకు ఉచిత హామీ పథకాలు అందేలా చేసేందుకు ఎంతమేర కసరత్తు చేశారు ? కాంగ్రెస్ పార్టీలోని మిగతా..2లో

## తెలంగాణతో సంబంధం ఉన్న 5 కారిడార్‌లకు లక్ష కోట్లు



హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు , కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. గత 10 సంవత్సరాలలో జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా మిగతా..2లో

## గొర్రెల స్కామ్‌పై సీతక్క ధ్వజం.. కేసీఆర్ పాలనలో స్కాములపై కఠిన చర్యలు తప్పవు..



హైదరాబాద్ : తెలంగాణలో అవినీతి దోపిడి చేసినవారిపై ఉక్కుపాదం మోపాలని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని బత్తులపల్లిలో పర్యటించిన ఆమె, మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో మిగతా..2లో

## మోదీ తీరు చూస్తే చిచ్చుబుడ్డి తుస్సుమంది అనక తప్పదు: షర్మిల




- మోదీ అమరావతికి మట్టి, సున్నమే ఇచ్చారన్న ఏపీసీసీ చీఫ్
- విభజన హామీలపై ప్రధాని స్పష్టత ఇవ్వలేదని అసంతృప్తి
- కేంద్రం నిధులు తేలేని చంద్రబాబు ప్రజలపై అప్పుల భారం మోపుతున్నారని విమర్శ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి నిధుల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్ర బాబు వైఖరిపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా మిగతా..2లో

## నల్గొండ ఆ రెండు రకాల తీవ్రవాదాలకు అడ్డాగా మారింది



- జిల్లా వామపక్ష, ఐఎస్ఐ తీవ్రవాదాలకు నిలయంగా మారిందని ఆరోపణ
- మదర్సాలను కూడా పాఠశాలల తరహాలో తనిఖీ చేయాలని డిమాండ్
- రాష్ట్రంలో ఆలయాలపై ఘటనల వెనుక కుట్ర ఉందని అనుమానం వ్యక్తం

హైదరాబాద్ : నల్గొండ జిల్లా రెండు రకాల తీవ్రవాదాలకు అడ్డాగా మారిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సంచలన ఆరోపణలు చేశారు. నల్గొండలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మిగతా..2లో

## ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు: ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : : భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోడీ ప్రస్తావించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోడీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోడీ పునరుద్ఘాటించారు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది.

# ఆస్ట్రేలియా ఎన్నికల్లో మళ్లీ ఆంథోనీ అల్బనీస్‌దే విజయం.!

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని పలువురు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్ వంటి జనాభా ఎక్కువగా ఉన్న తూర్పు రాష్ట్రాలలో సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ ముగిసింది, ఇంకా రెండు గంటల ఓటింగ్ మాత్రమే మిగిలి ఉంది. ఒపీనియన్ పోల్ ప్రకారం, ప్రధాని అల్బనీస్ లేబర్ పార్టీ కన్జర్వేటివ్ పార్టీ కన్నా స్వల్ప ఆధిక్యంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఓటింగ్ ముగిసిన 2 గంటల్లోనే ఎన్నికల ఫలితాలు రావడం ప్రారంభమయ్యే అవకాశం ఉంది. విశ్లేషకులు ప్రకారం, ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ఎన్నికల్లో విస్తృతమైన ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతిపక్ష నాయకుడు పీటర్ డట్టన్ విధానపరమైన తప్పులతో పాటు, ట్రంప్‌తో సైద్ధాంతిక సాన్నిహిత్యం ఉండటం ప్రతికూలంగా మారినట్లు తెలుస్తోంది. ఫెడరల్ ఎన్నికల్లో ప్రతిపక్ష నాయకుడు పీటర్ డట్టన్ తన స్థానాన్ని కోల్పోబోతున్నారని ఆస్ట్రేలియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ కూడా తెలిపింది.

# రోజుకు 12 గంటలు పబ్‌జీ గేమింగ్.. 19 ఏళ్ల యువకుడికి "పక్షవాతం"

మొదటి పేజి తరువాయి

రోజులో 12 గంటల పాటు పబ్‌జీ గేమ్ ఆడుతూ, గేమింగ్‌కి వ్యసనంలో మునగడం వల్ల ఒక సదరు టీనేజర్ "పాక్షిక పక్షవాతానికి" గురయ్యాడు. చివరకు వెన్నెముకకు సర్జరీ చేయించుకోవాల్సి వచ్చింది. 12 గంటల పాటు అదే పనిగా గేమ్ ఆడటం వల్ల అతడి వెన్నెముకపై తీవ్ర ప్రభావం పడింది. చివరకు అతను తన "మూత్రాశయం"పై నియంత్రణ కోల్పోయాడు. వెన్నెముక ఒత్తిడితో ఇలాంటి పరిస్థితి వచ్చింది. దాదాపుగా ఒక సంవత్సరం నుంచి నిర్ధారణ కాని వెన్నెముక క్షయవ్యాధి (టీబీ) పరిస్థితిని మరింత దిగజార్చింది. అతను ఆస్పత్రిలో చేరే సమయానికి నడిచే పరిస్థితుల్లో కూడా లేదు. ఇండియన్ స్పైనల్ ఇంజూరీస్ సెంటర్ వైద్యులు అతని వెన్నెముకలో తీవ్రమైన వైకల్యాన్ని గుర్తించారు. దీనిని "కైఫో-స్కోలియోసిస్" అని పిలిచే ప్రమాదకర పరిస్థితిగా గుర్తించారు. ఇది వెన్నెముక ముందుకు, పక్కు వంగడాన్ని కలిగి ఉంటుంది. స్కాన్ చేయడం ద్వారా క్షయవ్యాధి అతడి వెన్నెముకోని ఎముకలకు సోకిందని, దీని ఫలితంగా చీము ఏర్పడి అతని వెన్నుపాముపై ఒత్తిడి ఏర్పడిందని తేలింది. ముందస్తుగా టీబీ, అదే పనిగా గేమింగ్ వ్యసనం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చినట్లు ISICలోని స్పైన్ సర్వీసెస్ చీఫ్ డాక్టర్ వికాస్ టాండన్ అన్నారు. దీనిని నయం చేయడానికి వైద్యులు "స్పైనల్ నావిగేషన్" అనే టెక్నాలజీని వాడారు. దీని వల్ల వెన్నెముకలో స్క్రూలు అమర్చి, వెన్నెముకను అత్యంత ఖచ్చితత్వంతో సరిచేస్తారు. మన కారులో జీపీఎస్ ఎలా పనిచేస్తుందో అదే విధంగా ఈ టెక్నాలజీ ఉంటుంది. ఈ శస్త్ర చికిత్స తర్వాత కొన్ని రోజుల్లోనే యువకుడు కోలుకున్నట్లు వైద్యులు తెలిపారు. తిరిగి మూత్రాశయంపై నియంత్రణ సాధించడంతో పాటు నడవడం ప్రారంభించాడని, వెన్నుపాముప ఒత్తిడి తగ్గిందని చెప్పారు. సుదీర్ఘంగా ఫోన్‌లు వాడటం, ఒకే భంగిమలో కదలిక లేకుండా శరీరాన్ని గంటల పాటు అలాగే ఉంచడం వల్ల ఎముకలు, కీళ్లలో సమస్యలు ఏర్పడుతాయని వైద్యులు చెప్పారు.

# పాకిస్తాన్ కు భారత్ మరో షాక్

## - అన్ని రకాల మెయిల్ సర్వీసులు నిలిపివేత - ఒక్క వస్తువూ రాదు !

మొదటి పేజి తరువాయి

పాకిస్తాన్‌కు చెందిన "సైబర్ గ్రూప్ HOAX1337" ,"నేషనల్ సైబర్ క్రూ" వంటి హ్యాకింగ్ గ్రూపులు నగ్రోటా , సుంజువాన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్ వెబ్‌సైట్‌లను లక్ష్యంగా చేసుకున్న ఒక రోజు తర్వాత ఇస్లామాబాద్ నుండి మెయిల్ మార్పిడిని నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితులను ఎగతాళి చేసే సందేశాలతో హ్యాకర్లు వారిని అవమానించే ప్రయత్నం చేశారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ జిల్లాలో ఏప్రిల్ 22న జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడిలో 26 మంది పౌరులు మరణించారు. ఆ తర్వాత కేంద్రం పలు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా అక్కడి నుంచి ఎలాంటి పార్శిల్స్ తీసుకోవడం.. పంపడం ఆపేయాలని నిర్ణయించుకుంది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం, పాకిస్తాన్ జాతీయులకు జారీ చేసిన అన్ని ప్రత్యేక వీసాలను రద్దు చేయడం, పాకిస్తాన్ విమానయాన సంస్థలకు దాని గగనతలాన్ని మూసివేయడం , అమృత్‌సర్‌లోని అట్టారి-వాఘా సరిహద్దును మూసివేయడం వంటి అనేక చర్యలు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం తీసుకుంది. భారత్ పై పాకిస్తాన్ ఉగ్రకుట్రలు పన్నే అవకాశం కనిపిస్తోంది. పార్శిల్స్ రూపంలో పేలుడు పదార్థాలు కూడా పంపవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ముందస్తుగా భారత్ నిర్ణయం తీసుకుంది. ఉద్రిక్తతలు తగ్గే వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉండే అవకాశం ఉంది.పహల్గామ్ ఉగ్రవాద దాడి జరిగిన ఒక రోజు తర్వాత, ఏప్రిల్ 23న, భారతదేశంలోని పాకిస్తాన్ అత్యున్నత సైనిక అటాచ్‌లను పర్సనా నాన్ గ్రాటాగా ప్రకటించి, వారిని దేశం విడిచి వెళ్లమని ఆదేశించింది. భారతదేశం పాకిస్తాన్ నుండి తన సొంత సైనిక అటాచ్‌లను ఉపసంహరించుకుంది , ఇస్లామాబాద్‌లోని తన హైకమిషన్‌లో సిబ్బంది సంఖ్యను తగ్గించింది. ప్రస్తుతం సరిహద్దుల్లో యుద్ధమేఘాలు అలుముకున్నాయి. టెర్రరిస్టులను వదిలే ప్రసక్తే లేదని కేంద్రం చెబుతోంది.

# తెలంగాణతో సంబంధం ఉన్న 5 కారిడార్‌లకు లక్ష కోట్లు

మొదటి పేజి తరువాయి

సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే, అన్ని రాష్ట్రాల రాజధానులను జాతీయ రహదారులతో అనుసంధానం చేయడానికి కేంద్రం కృషి చేస్తున్నది. ఈ నిర్మాణం వెనుక ఉన్న ముఖ్యమైన అంశం తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ. 2014 వరకు రాష్ట్రంలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం 5,200 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉన్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ విస్తరణ తెలంగాణలోని 32 జిల్లా కేంద్రాల గుండా జాతీయ రహదారుల అనుసంధానానికి తోడ్పడింది. హైదరాబాద్-శ్రీశైలం రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా ప్రయాణానికి సంబంధించిన దూరం తగ్గించబడుతుంది. దీనితో పాటు, హైదరాబాద్-విజయవాడ మధ్య జాతీయ రహదారికి 6 లేన్‌ల నిర్మాణం కూడా జరుగుతుందని ఆయన చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో కొన్ని చోట్ల భూ సేకరణ సమస్యలు తలెత్తుతున్నాయి. భూ సేకరణ ఆలస్యం అయితే, నిర్మాణం కూడా ఆలస్యం అవుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఎంత త్వరగా భూమి సేకరించబడితే, అంత త్వరగా రహదారుల నిర్మాణం పూర్తి అవుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేలాదిమంది కోట్లతో వందల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరుగుతుంది. తెలంగాణకు సంబంధించి 5 ప్రధాన కారిడార్ల నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ నెల 5న కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తెలంగాణ రాష్ట్రానికి రానున్నారు. 5,416 కోట్ల రూపాయలతో 26 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం , శంకుస్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి. నితిన్ గడ్కారీ అదిలాబాద్ , హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణలో మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది.

# గొర్రెల స్కామ్‌పై సీతక్క ధ్వజం.. కేసీఆర్ పాలనలో స్కాములపై కఠిన చర్యలు తప్పవు..

మొదటి పేజి తరువాయి

స్కీముల పేరుతో భారీ స్కామ్‌లు జరిగాయని ఆరోపించారు.గొర్రెల పంపిణీ పథకం కింద పేదల వద్ద నుంచి డబ్బులు వసూలు చేసిన వారిని ముక్కుపిండి తిరిగి ఆ డబ్బులు రికవరీ చేస్తాం అంటూ సీతక్క ఘాటుగా స్పందించారు. ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా, వినూత్నంగా అమలు చేయబోతోందని ఆమె స్పష్టం చేశారు. అంతేకాదు.. కేసీఆర్ హయాంలో స్కీమ్‌లన్నీ స్కామ్‌లుగా మారాయి. అలాంటి వారిని వదిలే ప్రసక్తే లేదు. ప్రభుత్వ ధనాన్ని దోచుకున్న ప్రతీ ఒక్కరిని చట్టం ఎదుటకి తీసుకొస్తాం అంటూ హెచ్చరించారు. అదే సమయంలో రామప్ప ఆలయం వరల్డ్ హెరిటేజ్‌గా గుర్తింపు పొందిన నేపథ్యంలో ప్రపంచ దేశాల నుంచి ప్రముఖులకు ఆహ్వానం పంపినట్లు కూడా వెల్లడించారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటిద్దాం అని ఆమె పిలుపునిచ్చారు. ఇక గొర్రెల స్కామ్‌కు సంబంధించి ఏసీబీ దర్యాప్తు వేగం పుంజుకుంటోంది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న మొయినుద్దీన్ ఇంట్లో అధికారులు సోదాలు నిర్వహించి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఆ పత్రాల్లో అతని ఖాతా నుంచి భార్య ఖాతాకు భారీగా నిధులు బదిలీ అయినట్లు గుర్తించారు. అయితే ఈ స్కామ్‌లో మొయినుద్దీన్‌తో పాటు ఆయన కుమారుడు ఇక్రముద్దీన్ కూడా కీలక పాత్ర పోషించినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఇద్దరూ పరారీలో ఉండటంతో వారిని పట్టుకునేందుకు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. విచారణ మరింత దిశగా సాగుతుండగా, నిందితుల అరెస్టు కోసం చర్యలు కొనసాగుతున్నాయి.

# ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు: ప్రధాని మోడీ

మొదటి పేజి తరువాయి

అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ప్రధాని మోడీ అన్నారు. ఉగ్రవాదాన్ని అంతిమంగా నిర్మూలించేందుకు దేశాలు పరస్పరం మద్దతు ఇవ్వాలి అని పిలుపునిచ్చారు. ఇటీవల జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనను తీవ్రంగా ఖండించిన మోడీ, అతి త్వరలో నిందితులు శిక్షింపబడతారని నమ్మకం వ్యక్తం చేశారు. భారతదేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా గట్టి పోరాటం చేస్తోంది. ఇది మానవతా విలువలపై యుద్ధం. శాంతిని, అభివృద్ధిని కోరే ప్రతి దేశం ఈ పోరాటంలో భాగస్వామిగా మారాలి అని అన్నారు. భారత-అంగోలా సంబంధాలపై కూడా ప్రధాని చర్చించారు. వ్యాపారం, విద్యుత్, ఆరోగ్య, మైనింగ్, డిజిటల్ రంగాలలో సహకారం పెంపొందించుకోవాలని నిర్ణయించారు. అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సో మాట్లాడుతూ.. భారత్ తో తమ దేశానికి ఉన్న బంధం చరిత్రాత్మకమైందన్నారు. ఉగ్రవాదంపై ప్రధాని మోడీ తీసుకుంటున్న కఠిన వైఖరికి మద్దతు ప్రకటించారు. "మానవాళిని కాపాడుకోవాలంటే ఉగ్రవాదాన్ని నిర్మూలించాల్సిందే. భారత్ ఈ విషయంలో నాయకత్వాన్ని వహిస్తోంది" అని ప్రశంసించారు. ఈ భేటీలో భారత-అంగోలా ద్వైపాక్షిక ఒప్పందాలపై చర్చలు జరగగా, ఉభయ దేశాలు పలు రంగాల్లో కలిసి పనిచేయాలన్న నిర్ణయానికి వచ్చాయి. ఇక, మోడీ మాట్లాడుతూ.. "భారతదేశం శాంతియుత ప్రపంచ నిర్మాణానికి కట్టుబడి ఉంది. కానీ శాంతికి అంతరాయం కలిగించే శక్తుల్ని ఖండించడానికి ఏ మాత్రం వెనకాడదు" అని స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్ చేతిలో ఎమ్మెల్యేల ప్రోగ్రెస్ రిపోర్ట్..



మొదటి పేజి తరువాయి

అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు నడుస్తున్నారా.. లేదా ? అసెంబ్లీ స్థానాలకు కేటాయించిన నిధులను ఎంతమేర వినియోగించారు ? ఎలా వినియోగించారు ? కాంగ్రెస్ పార్టీలోకి చేరికలను ఎంతమేర ప్రోత్సహించ చగలిగారు ? వంటి అంశాలన్నీ ప్రోగ్రెస్ రిపోర్టులో ఉన్నట్లు తెలుస్తోంది. ఒక్కో ఎమ్మెల్యేను తన వద్దకు పిలుచుకొని ఈ నివేదికపై సీఎం రేవంత్ సమీక్షిస్తున్నట్లు సమాచారం. ఏడాదిన్నర పాలనా కాలంలోనే కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ప్రజా వ్యతిరేకత పెరిగిందనే ప్రచారం జరుగుతోంది. అటువంటి స్థితిని ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలను సీఎం రేవంత్ కౌన్సెలింగ్ చేసి, తగిన గైడెన్స్ ఇస్తున్నారట. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం చేస్తున్న పని గురించి అందరికీ వివరించాలని రేవంత్ సూచిస్తున్నారట.

### సొంత జిల్లా నుంచే మొదలుపెట్టిన సీఎం

తొలుత తన సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు చెందిన ఎమ్మెల్యేల పనితీరును తెలుసుకునేందుకు సీఎం రేవంత్ ప్రాధాన్యత ఇచ్చారు. గురువారం రోజు ఆయన తన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అయితే అందరినీ ఒకేసారి కూర్చోపెట్టి మాట్లాడకుండా ఒక్కొక్కరితో విడివిడిగా మాట్లాడారు. అసెంబ్లీ నియోజకవర్గంలోని సమస్యలు, రాజకీయ పరిస్థితులపై సదరు ఎమ్మెల్యేలతో విడివిడిగా రేవంత్ చర్చించారు. గత 17 నెలల్లో ఆయా అసెంబ్లీ స్థానాల్లో చేసిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలను ఆయా ఎమ్మెల్యేల ముందు సీఎం రేవంత్ పెట్టినట్లు తెలిసింది.

### మీ తరఫున ఏమేం చేశారో చెప్పండి ?

రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నీ చేశాం.. మీ తరఫున ఏమేం చేశారో చెప్పండని ఎమ్మెల్యేలను సీఎం అడిగినట్లు సమాచారం. పథకాల ప్రచారం కోసం మీరు చేసిన ప్రయత్నమేంటి ? ఎన్ని గ్రామాల్లో సభలు, సమావేశాలు నిర్వహించారు ? ఎక్కడ పాదయాత్రలు చేపట్టారు? పార్టీ కార్యకర్తలతో ఎన్ని సార్లు మీటింగ్లు పెట్టారు ? అనే అంశాలపై ఎమ్మెల్యేలను రేవంత్ ఆరా తీశారు. ఈ ప్రశ్నలకు సమాధానాలను పేపర్‌పై రాసివ్వాలని సీఎం అడిగినట్టు తెలిసింది. కొందరు ఎమ్మెల్యేలు సీఎం అడిగిన ప్రశ్నలకు సమాధానాలను చెప్పకుండా.. తమకు తెలిసిన కాంట్రాక్టర్ల బిల్లులను రిలీజ్ చేయించాలని అడిగినట్లు సమాచారం. నియోజకవర్గంలోని డెవలప్‌మెంట్ పనులపై ఫోకస్ పెట్టాలని అలాంటి వారికి సీఎం హితవు పలికారట.

టార్గెట్ జూన్ 2

ఈ ఏడాది జూన్ 2లోగా రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ విడివిడిగా ఈవిధంగా సమావేశాలు నిర్వహిస్తారట. ఆ తరువాత ఎమ్మెల్యేల అభ్యర్థనల మేరకు అవసరమైన చోట్లలో కొత్త పనులను సీఎం ప్రారంభిస్తారని అంటున్నారు. ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తారని అంచనా వేస్తున్నారు. మొత్తంమీద ఈ ప్రోగ్రెస్ రిపోర్టుల వ్యవహారంతో కొందరు అధికార పార్టీ ఎమ్మెల్యేలకు టెన్షన్ మొదలైందట.

# చంద్రబాబు గారూ.. ఇది ధర్మమేనా.. రైతులను నమ్మించి మోసం చేశారు

మొదటి పేజి తరువాయి



ఇక, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరు శెనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారని మండిపడ్డారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు.. ఇది న్యాయమేనా? అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, మిర్చి విషయంలో కూడా చంద్రబాబు రైతులను నమ్మించి మోసం చేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు.. క్వింటాకు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా రైతన్నలను మభ్యపెట్టారని తెలిపారు. అన్నం పెట్టే రైతులకు కూటమి ప్రభుత్వం సున్నం రాసిందన్నారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3 వేల కోట్లు పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు ఖర్చు చేశాం.. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నామన్నారు. మీరు కొత్తగా ఏం చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా?.. పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు కేటాయించడం దారుణమని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అయితే, ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే.. ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. జనాభాలో 60 శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారి తీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? అని ప్రశ్నించారు. కాగా, వెంటనే కూటమి ప్రభుత్వం తరఫున మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్నారు. కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యం చేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# అమరావతి అంటే వైసీపీకి కడుపు మంట..! వాళ్లు రాజధానిగా గుర్తించాల్సిన పనిలేదు..

మొదటి పేజి తరువాయి

రాజధాని పునఃప్రారంభ పనులు గొప్పగా మొదలయ్యాయన్నారు.. అమరావతిపై విషం చిమ్మిన స్వార్థపరులు ఇప్పటికైనా పశ్చాత్తాపం వ్యక్తం చేయాలని సూచించారు.. అలా చేస్తే.. తెలుగు ప్రజలు క్షమించక పోయినా.. దేవుడు వారిని క్షమిస్తారని వ్యాఖ్యానించారు.. ఇక, అమరావతి రీలాంచ్ సభకు వచ్చేందుకు వాహనాలు సరిపోక వేలమంది గ్రామాల్లో ఉండిపోయారని తెలిపారు.. సభలో సీఎం చంద్రబాబు నాయుడు పనితీరుపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంపై ఆయనకు ఉన్న కమిట్ మెంట్‌ను తెలియజేస్తాయన్నారు పార్థసారథి.. అమరావతి శక్తిని సాక్ష్యాత్తు ప్రధాని మోడీ గుర్తించి కీర్తిం చారు.. అమరావతి దేవతల రాజధాని అని మోడీ పేర్కొన్నారని గుర్తుచేశారు.. కానీ, అమరావతి భ్రమరావతి అని గత పాలకులు వ్యాఖ్యానించారని మండిపడ్డారు.. గత పాలకులు అమరావతి ప్రాధాన్యతను అవసరాన్ని ఇప్పటికైనా గుర్తించాలని సూచించారు.. ఇక, అమరావతి సభ సమయంలో అగ్ని ప్రమాదం వెనుక ఎవరైనా ఉంటే దానిపై పోలీసులు విచారణలో గుర్తిస్తారని తెలిపారు. అమరావతిని రాజధానిగా రాష్ట్ర ప్రజలు గుర్తించారు.. వైసీపీ గుర్తించాల్సిన అవసరం లేదు.. గుర్తించాలానే ఆలోచన విధానం వారికి లేదన్నారు.. అమరావతి అంటే వైసీపీకి కడుపు మంట అంటూ ఫైర్ అయ్యారకు.. మరోవైపు.. అమరావతికి చట్ట బద్ధత కల్పించే అంశంపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు మంత్రి కొలుసు పార్థసారథి..

# మోదీ తీరు చూస్తే చిచ్చుబుడ్డి తుస్సుమంది అనక తప్పదు: షర్మిల

మొదటి పేజి తరువాయి

కేంద్రానిదే అయినప్పటికీ, ప్రధాని మోదీ హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె ఆరోపించారు. "మోదీ తీరు చూస్తే చిచ్చుబుడ్డి తుస్సుమంది అనక తప్పదు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 94(3) సెక్షన్ ప్రకారం నవ్యాంధ్ర నూతన రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రానిదే. నూతన రాజధానిలో మౌలిక సదుపాయాలు కల్పన కేంద్రం కల్పించి ఇవ్వాల్సిందే. విభజన చట్టంలో కేంద్రం విధులేంటో ఇంత స్పష్టంగా పేర్కొంటే.. మరి ప్రధాని మోదీ గారు మనకు ఇస్తున్నది ఏమిటి? ఆనాడు 2015లో మట్టి కొట్టారు. నేడు సున్నం కొట్టి వెళ్ళారు. 10 ఏళ్ల క్రితం ఏం చెప్పి ఆంధ్రులకు తీరని ద్రోహం చేశారో.. నేడు అవే అబద్ధాలను అందంగా చెప్పి ఘరానా మోసం చేశారు. మళ్ళీ "అభివృద్ధి చేస్తాం, భుజాలు కలుపుతాం" అంటూ బూటకపు మాటలు చెప్పారు. 5 కోట్ల మంది కలల సౌధం అమరావతికి 2015 నుంచి అన్ని చేశామని పచ్చి అబద్ధాలు చెప్పారు. అన్ని ఇస్తే మాకు రాజధాని నిర్మాణం ఇంతవరకు ఎందుకు కాలేదు? అమరావతి నిర్మాణానికి ఖర్చయ్యే లక్ష కోట్లలో ఒక్క రూపాయి అయినా ప్రకటించారా? రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత అని హామీ ఇచ్చారా? కనీసం అమరావతికి చట్టబద్ధత ఇస్తున్నామని చెప్పారా? పోనీ విభజన హామీలపై టైమ్ బాండ్ క్లారిటీ ఇచ్చారా? చంద్రబాబు గారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మోదీని నమ్మి మళ్ళీ మళ్ళీ మోసపోతున్నట్లు తెలుసుకోవాలి. ఏదో ఉద్ధరిస్తారని, కాసులు కురిపిస్తారని నమ్మి ఒకసారి రాత్రి గోతిలో పడ్డ చంద్రబాబు గారు.. మళ్ళీ మోదీని పిలిచి అదే గోతిలో పగలు పడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని కాంగ్రెస్ పార్టీ పక్షాన సూటిగాదు.. ప్రశ్నిస్తున్నాం. రాజధానికి కావాల్సింది అప్పులు కానిధులు. రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని, అప్పు పుట్టనిదే జీతాలకు దిక్కులేదని చెప్పే మీరు రాజధాని నిర్మాణానికి ఎవరిని అడిగి రూ.60 వేల కోట్లు అప్పు తెస్తున్నారు? వడ్డీల భారం మోసేదెలా? వరల్డ్ బ్యాంక్, %ూణది, ఖఖీఔ%, హడ్కోల దగ్గర రాష్ట్రాన్ని ఎందుకు తాకట్టు పెడుతున్నారు? ప్రభుత్వ భూములు అంటే ప్రజల ఆస్తి వాటిని అమ్మి రాజధాని ఎలా కడతారు? కేంద్రం మెడలు వంచే దమ్ములేక భావితరాల మీద అప్పు భారం ఎందుకు మోపుతున్నారో రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు గారు సమాధానం చెప్పాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

# నల్గొండ ఆ రెండు రకాల తీవ్రవాదాలకు అడ్డాగా మారింది

మొదటి పేజి తరువాయి



ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నల్గొండ అత్యంత సున్నితమైన జిల్లా అని, ఇక్కడ వామపక్ష తీవ్రవాదంతో పాటు ఐఎస్ఐ సంబంధిత కార్యకలాపాలు కూడా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ఈ రెండు రకాల తీవ్రవాద శక్తులు బీజేపీ ఎదుగుదలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని, అయినప్పటికీ తమ పార్టీ కార్యకర్తలు ప్రాణాలకు తెగించి పార్టీ కోసం పనిచేస్తున్నారని అన్నారు. ఇటీవల పహల్గామ్‌లో మతం పేరుతో హిందువులపై జరిగిన దాడిని ప్రస్తావిస్తూ, దేశంలో పరిస్థితులు ఎటువైపు వెళుతున్నాయో సమాజం ఆలోచించాలని అన్నారు. వివిధ పేర్లతో జిహాద్ జరుగుతోందని, మదర్సాల ద్వారా కూడా ఇలాంటి కార్యకలాపాలు సాగుతున్నాయని ఆయన ఆరోపించారు. పాఠశాలలు, కళాశాలలను తనిఖీ చేస్తున్నట్లే జిల్లా కలెక్టర్, ఎస్పీలు మదర్సాలను కూడా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. మదర్సాలలో ఎవరు నివసిస్తున్నారు, వారికి ఎలాంటి బోధనలు అందుతున్నాయనే విషయాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రంలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, మదర్సాల వ్యవహారంపై కూడా దృష్టి సారించాలని సూచించారు. నల్గొండ వంటి ప్రాంతాల్లో ఐఎస్ఐ ఉగ్రవాదులు నేరాలకు పాల్పడుతుంటే, జిల్లా అధికారులు మదర్సాలు, రోహింగ్యాలు, బంగ్లాదేశీయుల లెక్కల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అధికారం మారినప్పుడల్లా ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయి వాస్తవాలను విస్మరించి పాలకులకు అనుకూలంగా పనిచేయడంలో విఫలమవుతోందని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి, సదాశివపేట, కొమురవెల్లిలలో ఇటీవల ఆలయాల్లో జరిగిన ఘటనలను రఘునందన్ రావు ప్రస్తావించారు. కొమురవెల్లి ఘటనలో మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి విగ్రహంపై మూత్ర విసర్జన చేశారని, జిన్నారం ఘటనలో కోతులు విగ్రహాన్ని పడేశాయని పోలీసులు చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. మానసిక స్థితి సరిగా లేని వ్యక్తులు కేవలం ఆలయాలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని, మసీదులు, చర్చిలలో ఇలాంటి సంఘటనలు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. కోతులు పడగొట్టేంత తేలికగా విగ్రహాలు ఉంటాయా అని ఆయన సందేహం వ్యక్తం చేశారు.

# విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడానికి ఒడిశా గవర్నర్ సూపర్ ఐడియా..!

మొదటి పేజి తరువాయి

ఆదా చేసే అవకాశం ఉంటుందన్నారు.. ఇక, ఒడిశా రాజ్ భవన్ ప్రాంగణంలో 150 కిలోవాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ పనిచేస్తోంది, త్వరలో మరో 400 కిలోవాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం అన్నారు హరిబాబు.. గవర్నర్ నివాసాన్ని నెట్ జీరో ఇంధన క్యాంపస్ గా మార్చడానికి ఇది ముఖ్యమైన ముందడుగుగా అభివర్ణించిన ఆయన.. మేడ్-ఇన్-ఇండియా ఎలక్ట్రిక్ వాహనాల వలన స్థిరమైన రవాణా దిశగా నిర్ణయాత్మక మార్పు జరుగుతోంది.. పీఎం-కుసుమ్ యోజన సౌరశక్తితో నడిచే పంపుసెట్లను ఏర్పాటు చేయడంలో రైతులకు సహాయ పడుతుందన్నారు. పీఎం సూర్య ఘర్ %-% ముఫ్త్ బిజిలీ యోజన సబ్సిడీ ధరలకే ఇంటి పైకప్పు పైన సౌర విద్యుత్ పరికరాన్ని అమర్చడం ద్వారా ఇంటికి విద్యుత్ అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు గవర్నర్ కంభంపాటి హరిబాబు.. కేంద్ర ప్రభుత్వం ఒకటి, రెండు కిలోవాట్లకు ఒక్కో ఇంటికి 30 వేలు చొప్పున, మూడవ కిలోవాట్‌కు 18 వేల చొప్పున సబ్సిడీని అందిస్తుందని వెల్లడించారు.. ఆర్థిక సహాయం గరిష్టంగా 3 కిలోవాట్ల సామర్థ్యం వరకు ఉన్న వారికి అందుబాటులో ఉంటుంది.. ఒడిశా రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి అదనంగా 25 వేలు, మూడవ కిలోవాట్‌కు 10 వేలు సబ్సిడీని అందిస్తోందన్నారు.. 3 కిలోవాట్ల సౌర వ్యవస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి 1.38 లక్షల సబ్సిడీ లభిస్తుందని పేర్కొన్నారు ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు.

# అమరావతి పనులపై నారాయణ కీలక వ్యాఖ్యలు.. ఆ బాధ్యత మోడీదే..!

మొదటి పేజి తరువాయి

నిర్మాణానికి కేంద్రం నిధులు ఇవ్వాల్సింది.. అలా ఇవ్వకుండా అప్పు ఇప్పించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు.. అమరావతి పునఃనిర్మాణం సభలో ప్రధాని మోడీ ప్రత్యేక హోదా మాట ప్రస్తావనే లేదని దుయ్యబట్టారు నారాయణ.. మరోవైపు.. కేంద్ర ప్రభుత్వం కుల గణన చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తోందన్నారు నారాయణ.. 2029 కల్లా కుల గణన పూర్తిచేసి బీసీ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు.. రాష్ట్రంలో కోడికత్తి, వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులు అలానే ఉన్నాయి.. ఆ కేసులను కూడి నిగ్గు తేల్చాలి అని సూచించారు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ.. కాగా, శుక్రవారం రోజు అమరావతి రీలాంచ్‌లో పాల్గొన్న ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు.. ఈ రోజు సోషల్ మీడియా వేదికగా.. ధన్యవాదాలు తెలిపారు.. "అమరావతి అభివృద్ధిలో నూతన, చారిత్రాత్మక అధ్యాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఏపీలోని నా సోదర, సోదరీమణుల మధ్య ఉండటం ఆనందంగా ఉంది. అమరావతి భవిష్యత్ కేంద్రంగా ఆవిర్భవిస్తుంది.. ఇది ఏపీ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను. నాకు మంచి మిత్రుడు, సీఎం చంద్రబాబుకి అమరావతి పట్ల ఉన్న దార్శనికత, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను నేను అభినందిస్తున్నాను" అంటూ ప్రధాని మోడీ ఎక్స్‌లో పేర్కొనగా.. "రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మీడియా, సోషల్ మీడియాకి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు.. ప్రజల సహకారంతో, కేంద్రం మద్దతుతో పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని నిర్మిస్తాం.. మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం.. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు..

# కేంద్ర కులగణన ప్రకటనపై భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు



మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం అన్ని నిర్ణయాల్లో కులగణనను పరిగణనలోకి తీసుకుంటుందన్నారు. కులగణన సర్వే ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలన్న డిమాండ్ చేసిన సంగతి ఆయన గుర్తు చేశారు. కానీ అప్పట్లో కేంద్రం స్పందించకపోయినప్పటికీ, ఇప్పుడు ప్రజల ఒత్తిడికి తలొగ్గి కులగణన చేపట్టేందుకు ఒప్పుకున్నట్టు తెలిపారు. ఇన్నాళ్లు రాష్ట్రంలో జరిగిన కులగణనను విమర్శించిన బీజేపీ ఇప్పుడు అదే మార్గాన్ని అనుసరించడాన్ని సానుకూల పరిణామంగా అభివర్ణించారు. రాష్ట్రంలోని బీసీలు ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అండగా నిలవాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

## పేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట.. బాలబాట




రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): విద్యతోనే సమాజంలో గౌరవ జీవితం లభిస్తుందని,పేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే బాలబాటతో విద్యాబుద్ధులు నేర్చి ఉన్నతి సాధించాలని కార్డ్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అన్నారు. శనివారం కార్డ్ సంస్థ ఆధ్వర్యంలో రెంటచింతల లోని సుగాలి కాలనీలో ఏర్పాటు చేసిన బాలబాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెంటచింతల బాలబాట ఏసిఓ వి రవి మాట్లాడుతూ ఇంటింటికి ప్రచారం ద్వారా 5 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయసున్న బడి ఈడు పిల్లలను గుర్తించి సమీప ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ , ఆఫ్ లైన్ లో అడ్మిషన్, ప్రమోషన్ కార్యకలాపాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, విద్యపై పిల్లలో ఆసక్తిని పెంపొందించే సంసిద్ధత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్య ప్రాముఖ్యతని గుర్తించి తల్లిదండ్రులు వారి పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో సుగాలి కాలనీ బాలబాట డివో కేతావత్ ధనలక్ష్మి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణ మరియు వాతావరణ కాలుష్యంపై విచారణ జరిపి కఠిన చర్యలు చేపట్టాలి




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : కొసనం సుబ్బారావు అను నేను మరియు సూరంపల్లి గ్రామస్తులు విన్నవించునది ఏమనగా కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లి గ్రామం నందు పోలవరం కాలవ ప్రక్కనే వల్లం పూడి నందకిషోర్ అను అతను ఎస్. జె. పాలిమర్స్ పేరుతో డోర్స్ తయారీ కంపెనీని నెలకొల్పినాడు .సదరు నందకిషోర్ సూరంపల్లి గ్రామం, ఆర్ఎస్ నెంబర్ 217 లోని కొద్దిపాటి భూమిని కొనుగోలు చేసి, దానికి అనుకొనే ఉన్న ఆర్ఎస్ నెంబర్ 214 లోని కోట్లాది రూపాయల విలువైన మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి, ఫెన్సింగ్ వేసి దానిలో కూడా అక్రమ నిర్మాణాలు చేపట్టినాడు. సదరు ఆర్ఎస్ నెంబర్ 214 లోని భూమి, ప్రభుత్వ భూమిగా రెవెన్యూ రికార్డుల నందు నమోదయి ఉన్నది. అలాగే ఆర్ఎస్ నెంబర్ 217 లోని కొంత భూమిని మాత్రమే కొనుగోలు చేసి ఆర్ఎస్ నెంబర్ 217 లోని ప్రభుత్వ భూమిని, అలాగే పోలవరం కాలవ భూమిని ,ఆక్రమించి దానిలో కూడా ఫెన్సింగ్ వేసి ,పోలవరం కాలవ వైపు నుంచి తన కంపెనీలోకి, రహదారి నిర్మాణం చేసినాడు. సదరు రహదారి నిర్మాణం చేసిన భూమి ఆర్ఎస్ నెంబర్ 217 లోని ప్రభుత్వ భూమి. ఇలా సదరు నందకిషోర్ అను అతను కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి, భూమిని అక్రమంగా ఆక్రమించి, యదేచ్ఛగా అనుభవించుచున్నాడు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు అతను ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి, కనీస విచారణ కూడా చేపట్టడం లేదు. అలాగే సదరు డోర్ల తయారీ పరిశ్రమలో కంపెనీ నుండి వచ్చే వ్యర్థాలను, కెమికల్ పౌడర్ ను కంపెనీ చుట్టూ గుట్టలు గుట్టలుగా పోసి తీవ్ర వాతావరణ కాలుష్యాన్ని కలుగజేస్తున్నాడు. అలాగే రాత్రి సమయంలో కంపెనీ నుండి వ్యర్థాలుగా వచ్చిన కెమికల్స్ ను, పౌడర్ను కంపెనీకి ఆనుకొని ఉన్న పోలవరం కాలవలోని నీటిలో కలిపివేస్తూ, పోలవరం కాలంలోని నీటిని పూర్తిగా కలుషితం చేస్తున్నాడు. అంతేకాకుండా కంపెనీ నుండి విడుదలయ్యే వ్యర్థ రసాయనాలను ,కంపెనీ గోడకు అనుకొని ఒక పెద్ద బోర్వెల్ ను తవ్వించి ఆ బోర్వెల్ లోకి రసాయనాలు, డస్ట్ వదిలి భూగర్భ జలాలను పూర్తిగా కలుషితం చేస్తున్నాడు. కంపెనీ చుట్టూ రసాయన వ్యర్థాలు గుట్టలు గుట్టలుగా పోసి ఉన్నాయి. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను ,పోలవరం కాలువ భూములను ఆక్రమించి ,నిర్మాణాలు చేపట్టి అక్రమంగా అనుభవిస్తున్న కూడా, రెవెన్యూ అధికారులు కానీ, ఇరిగేషన్ అధికారులు కానీ అటువైపు కన్నెత్తి చూడటం లేదు. అలాగే కంపెనీ నుంచి వచ్చే వ్యర్థాలను కంపెనీ చుట్టుపక్కలే గుట్టలు గుట్టలుగా పోయడం వల్ల, దాని నుంచి వచ్చే కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే అతను పోలవరం కాలవలో పోస్తున్న రసాయనిక వ్యర్థాలు, వేస్ట్ మెటీరియల్ వల్ల పోలవరం కాలువ నీళ్లు పూర్తిగా కలుషితం అవుతున్నాయి. అలాగే సదరు కంపెనీ పక్కనే బోర్వెల్ తవ్వించి ,వ్యర్థాలను దాన్లో వదలటం వల్ల గ్రౌండ్ వాటర్ మొత్తం నాశనం అవుతున్నది. మరియు ఆ కంపెనీ నుంచి వచ్చే ఘాటైన వాసన వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై నేను ,గ్రామస్తులు పలు దఫాలుగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రిన్సిపల్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ వారికి ,కృష్ణా జిల్లా కలెక్టర్ వారికి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గుడివాడ వారికి, గన్నవరం మండలం తహసిల్దార్ వారికి, ది 17 ఏప్రిల్ 2025న ఫిర్యాదు చేయడం జరిగింది మరియు నిన్న కూడా అధికారులను కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. అయినను ఇప్పటివరకు ఎటువంటి చర్యలు లేవు కావున దీనిపై ఈ వార్తను ప్రచురించి న్యాయం చేయ ప్రార్థన.కొసనం సుబ్బారావు మరియు గ్రామస్తులు, సూరంపల్లి గ్రామం, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా. ఫోన్ నెంబర్ 9182933854

## జనుము విత్తనాలు మంజూరు : ఏవో రమేష్ రెడ్డి.

సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్( శుభోదయం న్యూస్): మండలానికి 100 క్వింటాలు జనుము విత్తనాలు మంజూరు అయినట్టు సిద్ధవటం మండల వ్యవసాయాధికారి శ్రీ కె.రమేష్ రెడ్డి తెలిపారు.2025 ఖరీఫ్ కి సంబంధించి పచ్చిరొట్టె విత్తనాల పంపిణీలో భాగంగా జనుము విత్తనాలను 50% సబ్సిడీపై పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జీలుగలు మాత్రం ఈ సీజనుకు అందుబాటులో లేవు అని తెలిపారు. అయినప్పటికీ జనుము విత్తనాల ద్వారా మంచి పోషకాలు లభిస్తుందన్నారు. ఒక ఏకరానికి 10 కిలోల విత్తన మోతాదు, తద్వారా 8 నుండి 10 టన్నుల పచ్చిరొట్టె ఎరువు లభిస్తుంది. ఒక టన్ను పచ్చిరొట్టె ఎరువులో 4 కిలోల నత్రజని, 1 కిలో భాస్వరం,5.3 కిలోల పోటాష్ లభిస్తుంది అని తెలిపారు. పూర్తి ధర 10 కిలోలు రూ.1090 కాగా 50% సబ్సిడీ పోను రైతు చెల్లించాల్సిన ధర 10 కిలోలు రూ.545 మాత్రమే.కావున జనుము విత్తనాలు కావలసిన రైతులు రిజిస్ట్రేషన్ కొరకు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం తీసుకొని వారి పరిధిలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని కోరారు.

## బోర్డో మిశ్రమ తయారీ పద్ధతి పై రైతులకు ప్రదర్శన



సిద్ధవటం మండల విలేఖరి జాకీర్ హుస్సేన్( శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం, జ్యోతి గ్రామంలో ఉన్న ఎస్. వి. అగ్రికల్చరల్ కళాశాల విద్యార్థినీలు గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమం లో భాగంగా బోర్డో మిశ్రమం తయారీ మరియు వాడకం పై రైతులకు ప్రదర్శన నిర్వహించారు. 1 కేజీ తామ్ర సల్ఫేట్ 5లీటర్ల నీటిలో పూర్తిగా కరిగించుకోవాలి. వేరే బకెట్ లో 1 కేజీ సుడి సున్నం 5 లీటర్ల నీటిలో కలపాలి. సున్నం ద్రావణాన్ని తామ్ర సల్ఫేట్ ద్రావణం లో నెమ్మదిగా పోస్తూ కలపాలి. రైతులకు మిశ్రమంలో ఎప్పుడూ సున్నాన్ని తామ్ర సల్ఫేట్ ద్రావణం లో కలపాలని, కానీ తామ్ర సల్ఫేట్ ను సున్నం లో కలపరాదని హెచ్చరించారు. ద్రావణ పీ హెచ్ పరీక్ష తటస్థంగా లేదా కొద్దిగా క్షార గుణంగా ఉండాలని సూచించారు. ఈ మిశ్రమాన్ని ఫలధార పంటలు, కూరగాయల పంటలు మరియు తోటలలో వ్యాధుల నివారణకు ఉపయోగించవచ్చు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉత్సాహంగా పాల్గొని తక్కువ ఖర్చుతో పంటల్లో వ్యాధుల నియంత్రించే ప్రక్రియను నేర్చుకున్నారు. రైతులు ఈ సాధనాన్ని నేర్చుకోవడం పై సంతోషం వ్యక్తం చేశారు.

## లేపాక్షి మండలం నందు రాగి పంట కొనుగోలు కేంద్రం ఏర్పాటు

లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్(శుభోదయం న్యూస్) : మండల పరిధిలో ఉన్న సివిల్ సప్లై వారు, %ఖూజూ% వారు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఒక క్వింటాళ్ల 4290/- రూపాయలు చొప్పున రాగులు కొనుగోలు చేస్తారు. ఇప్పటి వరకు లేపాక్షి మండల నందు 26 మంది రైతులకు గాను 416.5 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు .అలాగే రబీ 2024-25 రాగి పంట 227 మంది రైతులకు గాను 174 ఎకరాలు పంట నమోదు చేయడం జరిగింది.కావున రాగి పంట సాగుచేసిన రైతులు తమ రైతు సేవ కేంద్రం సిబ్బంది ని సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలని తెలియజేశారు.ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీలత తెలియజేశారు.

## నూతన లేపాక్షి మండల పిడిఎస్యు కమిటీ ఎన్నిక చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి




లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్) పిడిఎస్ యు విద్యార్థి సంఘం నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా నూతన పిడిఎస్ యు మండల కమిటీని 11 మంది తో ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్ష కార్యదర్శులుగా విక్రమ్ నందిషలను ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులుగా శివ నాగేంద్ర దేవా సహాయ కార్యదర్శిగా సురేష్ సుహేల్ అంజి ముగ్గురు కమిటీ సభ్యులుగా ఎన్నిక చేసుకున్నారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి విద్యార్థులను కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వ విద్యా పరిరక్షణకై పోరాడుతూ విద్యా ప్రవేటీకరణ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా భవిష్యత్తు ఉద్యమాలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి బాబావలి మరియు లేపాక్షి మండల నాయకులు పాల్గొన్నారు.

## టూరిస్టులపై దాడిని ఖండిస్తూ ర్యాలీ నిర్వహించిన రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్




శుభోదయం న్యూస్: పాకిస్తాన్ ఉగ్రవాదులు టూరిస్టులపై జరిపిన దాడిని ఖండిస్తూ..బాపట్ల రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బాపట్ల వారి అధ్వర్యంలో చీలు రోడ్ దగ్గర నుండి అంబేద్కర్ విగ్రహం వరకు శాంతియుత ప్రదర్శన శనివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బోటు కృష్ణ ఏజెంట్ మిత్రులందరూ పాల్గొని జయప్రదం చేశారు,

## నల్లమోతు వారి పాలెం రామాలయం వార్షికోత్సవ వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే గ్రామ ప్రజలు



(శుభోదయం న్యూస్) బాపట్ల: జిల్లాకర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో రామాలయం వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు.ఈ కార్యక్రమంలో మాడా శ్రీనివాసరావు,చిన్నా, వెంకటస్వామి,బాజీ,బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ బాల్య వివాహాలపై ప్రత్యేక అవగాహన సదస్సు




(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా: మండల లీగల్ సర్వీస్ అథారిటీ, చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి బాలల సంబంధిత ప్రభుత్వ శాఖలతో సమన్వయ సమావేశం,క్రాఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ తంబి అధ్యక్షతన బాపట్ల పట్టణంలోని యాత్రి నివాస్ మీటింగ్ హాల్లో నిర్వహించడం జరిగింది.బాపట్ల జిల్లాలో బాలల హక్కులు,బాల్యవివాహాలు తదితర బాలలకు సంబంధించిన సమస్యలు గురించి బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.వాణి ముఖ్యఅతిథిగా హాజరై బాపట్ల జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ బాల్యవివాహాల నిర్మూలనకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో అనే అంశంపై జిల్లా అధికారులతో చర్చించడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనకు,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుటకు జిల్లా విద్యాశాఖ అధికారులు కృషిచేయాలని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలియజేశారు.అసిస్టెంట్ లేబర్ కమిషనర్ డివి శివప్రసాద్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా కార్మిక శాఖ విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఎక్కడైతే బాల కార్మికులు పనిచేస్తున్నారో వారిని గుర్తించి, యజమానులపై కేసులు నమోదు చేసి,జరిమానాలు విదించడం జరుగుతుందని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో బాల కార్మిక వ్యవస్థని నిర్మూలన చేయడానికి పనిచేస్తున్నామని తెలియజేశారు. బాపట్ల పట్టణ సిఐ రాంబాబు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ,బాల్యవాహాలు,బాలలపై లైంగిక వేధింపుల గురించి ఫిర్యాదు అందిన వెంటనే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రత్యేక ప్రాంతాలను ఎంపిక చేసుకొని,ఆ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల్ని ఏర్పాటు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పి. పురుషోత్తం డిప్యూటీ డిఇఓ సురేష్, సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ బడుగు కిషోర్, సిడిపిఓలు,ఐసిడిఎస్ సూపర్వైజర్స్,డిసిపి యూనిట్ ప్రతినిధులు,మండల లీగల్ సర్వీస్ అథారిటీ ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):కాకుల మర్రి లక్ష్మణ్ బాబు బర్త్ డే సందర్భంగా ఘనంగా పుట్టినరోజు వేడుకలు చేయడం జరిగింది. టిఆర్ఎస్వి ములుగు జిల్లా నాయకుల దుర్గం రాజ్ కుమార్ మాట్లాడుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ పేదలకు బలహీన వర్గాల ఆశాజ్యోతి నేను నేనున్నానని మంచి మనసున్న నాయకుడు కార్యకర్తలకు విజ్ఞప్తి ధైర్యం ఇచ్చే నాయకుడు ఏ చిన్న సమస్య వచ్చినా నేనున్నానని ముందుకు నడిచే నాయకులు ఏ కార్యకర్తకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని ధైర్యం చెప్పే నాయకుడు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కాకుల మారి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది అదేవిధంగా పిల్లలకు స్వీట్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో డి మహేందర్ బి ప్రశాంత్ జై శివాజీ రాజబాబు నరేందర్ సాయి రామ్ చరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలిస్ట్ స్టేషన్ కు డ్రోన్ కెమెరా అందించిన శ్రీ హర్షిణి విద్యాసంస్థలు చైర్మెన్ గోరంట్ల రవికుమార్ ను అభినందించిన జిల్లా ఎస్పీ దామోదర్




ఒంగోలు, శుభోదయం న్యూస్: ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్ కు శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ విలువైన డ్రోన్ కెమెరా అందించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ దామోదర్ ను కలిసి డ్రోన్ కెమెరాను అందించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రోగ్రాంలో భాగంగా డ్రోన్ కెమెరాను అందించినట్లు గోరంట్ల తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దామోదర్ గోరంట్ల రవికుమార్ ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఎస్ఐ, సిఐలు పాల్గొన్నారు. అనంతరం జిల్లాలో మొట్టమొదటిసారిగా ప్రారంభం కానున్న శ్రీ హర్షిణి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభోత్సవానికి జిల్లా ఎస్పీ దామోదర్ ను గోరంట్ల ఆహ్వానించారు.

## పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) మే-03: పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం రోజున పారిశుధ్య కార్మికులకు బట్టలు. ఈ.ఎస్.ఐ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పారిశుధ్య కార్మికులకు బట్టలు, కార్డులను అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ



సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మేడే అంటే కార్మికులు హక్కుల కోసం పోరాడి సాధించుకున్న రోజు అని అన్నారు. పారిశుధ్య కార్మికులు కష్టపడి పని చేస్తున్నారని, వారి పని విధానాన్ని మెరుగుపరుచుకొని, విధులు నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్లాస్టిక్ కవర్లను, చెత్తను కొందరు పట్టణ ప్రజలు డ్రైనేజీలో, వ్యాపారులు రోడ్లపై వేస్తున్నారని దీనివల్ల పారిశుద్ధ్య కార్మికులకు ఇబ్బంది అవుతుందని వారు చేసే పని మనం కూడా చేస్తే వారి కష్టం విలువ తెలుస్తుందని పేర్కొన్నారు. మన పరిసర ప్రాంతాలను మనమే పరిశుభ్ర పరుచుకుంటూ చెత్తను డబ్బాలలో వేసి, మీ వద్దకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి అందజేసి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. పెద్దపల్లి పట్టణంలో 25 కోట్ల 60 లక్షల రూపాయల అమృత్ 2 నిధులతో రెండు వాటర్ ట్యాంకులతో పాటు, పైప్ లైన్ల నిర్మాణం ద్వారా చివరి ప్రాంత ప్రజలకు ఈ నల్ల కనెక్షన్లు ఇచ్చే పనులు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణంలో వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా వాటర్ మేనేజ్మెంట్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అర్హుల జాబితాలో పేరు ఉండి, ఇంటి స్థలం ఉన్న పారిశుధ్య కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మరియు మున్సిపల్ సిబ్బంది మాజీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మే 20న జరిగే సమ్మె పోస్టర్ ఆవిష్కరణ




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) మే-03: మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని ముద్రించిన పోస్టర్ను స్థానిక మండల ఆఫీసు వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని, కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులకు నష్టం చేసి, యజమానులకు లాభం చేసే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రస్తుతం ఉన్న 29 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేయరాదని, పెరుగుతున్న నిత్యవసర సరుకుల, ధరలు నియంత్రించాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, తదితర డిమాండ్లతో మే 20 జరిగే దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని సింగరేణి,ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సిఎల్, బసంత నగర్ సిమెంట్ కంపెనీ, రైస్ మిల్లు పరిశ్రమలతో పాటు జిల్లాలోని అసంఘటిత, సంఘటిత రంగ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్. నాయకులు ఎండి. కాజా. నరేష్, మామిడిపల్లి తిరుపతి. ముస్తఫా. పరుశరాములు. శ్రీనివాస్. రాజయ్య. దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## : జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) మే-03: కాల్వ శ్రీరాంపూర్ మండలంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోన్నాయిటెంకం శివరామకృష్ణ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ పత్రిక విలేకరులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ పత్రికా విలేకరులు నిజాన్ని నిర్భయంగా రాయాలని అన్నారు. ఎక్కడో జరిగిన సమాచారాన్ని మన కళ్ల ముందు కనిపించే విధంగా చేసేవారే పత్రికా విలేకరులని వారి సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి సిద్ధం సదానందం పటేల్. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రావి కోటేశ్వర్ లింగం,వీరగోని రమేష్ గౌడ్, అనుముల అనంతరెడ్డి, శ్రీమంతుల కొండాల్ చారి,మేకల మల్లేష్ యాదవ్, మెట్టు మధుకర్,గాదర్ల వెంకటరాజం జిలకర రమేష్, మేడి దేవేందర్, అశోక్,వడ్లూరి రాజేశ్వరరావు,వోడ్నాల అజయ్. రామగళ్ళ సురేష్ లు ఉన్నారు.

## పెద్దపల్లి జిల్లా కల్వచర్లలో మహిళా దారుణ హత్య



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్ )మే -03: పెద్దపల్లి జిల్లాలో దారుణ హత్య చోటు చేసుకుంది,ఓ మహిళను అత్యంత కిరాతకంగా హతమార్చిన భయానక ఘటన పెద్దపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. రామగిరి మండల పరిధిలోని కల్వచర్ల గ్రామ శివారులో గుర్తు తెలియని దుండగులు మహిళ తలపై సిమెంట్ ఇటుకలతో కొట్టి హత్య చేశారు.హత్య అనంతరం మృతదేహాన్ని గ్రామ శివారులో పడేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ మేరకు మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు హుటాహుటిన రామగిరి పోలీసులకు సమాచారం అందజేయగా.. వారు ఘటనా స్థలానికి చేరుకుని హత్య జరిగిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అక్కడున్న ప్రాథమిక ఆధారాలను సేకరించారు. అయితే, మహిళను సిమెంట్ ఇటుకతో దుండగులు బలంగా కొట్టి చంపినట్లుగా పోలీసులు నిర్ధారించారు. మృతురాలు మంచిర్యాల జిల్లా ఐబీ తాండూరు గ్రామానికి చెందిన మహిళగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా రామగిరి పోలీసులు వెల్లడించారు.

## ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ హాస్పిటల్లో ఎమ్మారై, సిటీ స్కాన్ సెంటర్లను నడపడం ఎత్తివేయాలి: ఏఐవైఎఫ్.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): ఎమ్మారై సిటీ స్కాన్ పేర్లతో పేద ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వ హాస్పిటల్లో ఎంఆర్ఎఫ్ సిటీ స్కాన్ సెంటర్లను ఎత్తివేయాలి అని,ప్రభుత్వ ఆస్పటల్ యాజమాన్యమే ఎంఆర్ఐ సిటీ స్కాలర్లను నిర్వహించేలా చూడాలి అని జిల్లా అధికార ప్రభుత్వ యంత్రాంగం డిమాండ్ చేసిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు.తక్షణమే ప్రవేట్ సిటి స్కానింగ్ రద్దుపరిచి పేద రోగులకు అండగా ప్రభుత్వమే సిటీ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం, సిటీ స్కానింగ్ వ్యవహారం తేల్చలేని పరిస్థితిలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని పేద రోగులకు అండగా ఉంటామని హెచ్చరించారు.ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేసే సిటి స్కానింగ్ హాస్పిటల్ కు ఎటువంటి సంబంధం లేదని నిర్లక్ష్యంగా చెబుతున్న నంద్యాల ప్రభుత్వ ఆస్పిటల్ సూపర్డెంట్.వీటితోపాటు నంద్యాల మెడికల్ కాలేజ్ ఏర్పాటు అయిన తర్వాత హాస్పిటల్ లో ఒక డాక్టర్ కూడా సమయానికి రాకపోవడం అదేవిధంగా 24 అవర్స్ డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండే విధంగా నిర్లక్ష్యం వహిస్తున్నారు అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మో అన్ని రకాల మెడిసిన్లు మాకు అందుబాటులో ఉన్నాయి అంటున్నారు కానీ,పుట్టగొడుగుల్లా పేద రోగుల పేషెంట్లను బయట మందులు రాసి ఇవ్వడము అందరూ చూస్తూనే ఉన్నారు అయినప్పటికీ ప్రభుత్వ ఆస్పిటల్ లేకుండా డాక్టర్లకు బయట ఉండి నుండి మెడికల్ స్టోర్లకు ఉన్న సంబంధం ఏమిటో అర్థం కాలేదు.కాబట్టి తక్షణమే వీటి పైన ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్, పట్టణ కార్యదర్శి విష్ణు, మధు, పాములేటి తదితరులు పాల్గొనడం జరిగింది

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఘన స్వాగతం పలుకుతున్న హెూం మినిస్టర్ రెవిన్యూ మినిస్టర్



(శుభోదయం న్యూస్) : బాపట్ల జిల్లా ఎయిర్ పోర్ట్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఘన స్వాగతం పలుకుతున్న హెూం మినిస్టర్ వంగపూడి అనిత రెవెన్యూ మినిస్టర్ అనగానే సత్య ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు.

## గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య ( శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలోని ఐనముక్కల వద్ద . రోడ్డుపై గల గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో 2025%-%2026 విద్యా సంవత్సరానికి 3వ తరగతి నుండి 6వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు.ప్రత్యేకించి గిరిజన బాలికల విద్యాభివృద్ధిని లక్ష్యంగా ఏర్పాటైన ఈ పాఠశాలలో, అత్యుత్తమ వసతి, భోజన సదుపాయాలు, నిపుణులైన ఉపాధ్యాయ బృందం ద్వారా ఉచిత విద్యను అందిస్తున్నారు. విద్యతో పాటు క్రీడలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయి.ప్రవేశానికి ఖాళీల వివరాలు:3వ తరగతి: మొత్తం 40 సీట్లు 32 5: 2 1 ,4వ తరగతి: 10 ఖాళీలు,5వ తరగతి: 10 ఖాళీలు6వ తరగతి: 6 ఖాళీలుఈ ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థినులు వినియోగించుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు. ప్రవేశానికి ఆసక్తి ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు లేదా సంరక్షకులు ఈ నెల 25వ తేదీ లోపు దరఖాస్తులను పాఠశాల కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు846693663893475843O6

## వీరవల్లిలో కిషోర వికాస బాలికల సమ్మర్ స్పెషల్ తరగతులు ప్రారంభం



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామంలో గన్నవరం ప్రాజెక్ట్ లెవెల్ లో మే 2 నుంచి జూన్ 10 వరకు కిషోర వికాస బాలికల సమ్మర్ స్పెషల్ క్లాస్ లు ప్రారంభించారు.ఈ సమ్మర్ స్పెషల్ క్లాస్ లు మొత్తం 12 జరుగుతాయాని వాటికీ సంబంధించి కొంతమంది సభ్యులతో గ్రూవు లు ఏర్పాటుచేశామని అన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు అధికమించే విదంగా వారిని సిద్ధం చేయడమని మరి ముఖ్యంగా మొబైల్ వాడకంలో జాగ్రత్తలు పాటించడం, సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవడం, పరిశుభ్రత విషయంలో కిషోర్ బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికీ అవగాహన కలిగించడం, ఎవరిని నమ్మాలి ఎవరిని నమ్మకూడదు, ఎటువంటి పనులు చేయకూడదు,ఆపద వచ్చినప్పుడు ఎలా తెలివిగా ఎలా ఎదుర్కొనాలి అనే అంశాలను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి కోడూరుపాడు, ఉమామహేశ్వరపురం, నారాయణపురం మొదలగు ప్రాంతాల అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు, జిఎన్ఎంలు,మహిళా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారని కార్యనిర్వాహకులు తెలియజేశారు.

## త్రాగునీటి కోసం మహిళలు ధర్నా, నిలిచిపోయిన వాహనాలు



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం సుందరయ్య కాలనీలో తాగునీరు లేక అనేక అవస్థలు పడుతున్నామంటూ సుందరయ్య కాలనీ మహిళలు తరలివచ్చి పంచాయతీ కార్యాలయం ఎదురుగా కర్నూల్ గుంటూరు జాతీయ రహదారిపై కొద్దిసేపు మహిళలు



ధర్నా శనివారం నిర్వహించారు. వేసవిలో ఎండలు విపరీతంగా ఉండడముతో ఎండ దెబ్బకు తట్టుకోలేక త్రాగేందుకు చుక్క నీరు లేక అనేక అవస్థలు పడుతున్నామని మహిళలు వాపోయారు. ధర్నా నిర్వహించడంతో కర్నూల్ గుంటూరు వెళ్లే బస్సులు కార్లు తదితర వాహనాలు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న దోర్నాల ఏఎస్ఐ రమణారెడ్డి ధర్నా జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి అధికారు లతో మహిళలకు శాంతియుతంగా నచ్చజెప్పడంతో ధర్నా ను విరమించుకొని మహిళలు ఇంటికి తిరిగి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య కాలనీ మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పుట్టకుంట సతీష్ కుమార్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం

### అలోక్ కుమార్, అంతర్జాతీయ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందిలిఅలోక్ కుమార్విశ్వ హిందూ పరిషత్ జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్ శనివారం హనుమాన్ జంక్షన్ లో వీహెచ్ పీ జాతీయ ట్రస్టీ, ప్రముఖ పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా శ్రీ కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేలు జాతి గోవులతో నిర్వహిస్తున్న సతీష్ కుమార్ సొంత గోశాలలో గోమాతకు పూజలు చేశారు. అ తరువాత సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి హ్యాండీ క్యాఫ్డ్ స్కూల్ విద్యార్థులకు దుస్తులు, వీల్ చైర్ లు, కృత్రిమ కాళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అలోక్ కుమార్ మాట్లాడుతూ, విశ్వ హిందూ పరిషత్ ఆశయాలకు అనుగుణంగా పుట్టగుంట లాంటి వ్యక్తులు సేవ చేయడం గొప్ప విషయమన్నారు. హిందూ సమాజ అభివృద్ధి కోసం అంతర్జాతీయ స్థాయిలో తాము కృషి చేస్తున్నామన్నారు. ,విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధులు రవికుమార్ దుర్గా ప్రసాదరాజు, శ్రీనివాస రాజు, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆచార్య చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు మాట్లాడుతూ తిరుపతి రోడ్లపై అనాధలుగా ఉన్న చిన్నారులను దత్తాతగా తీసుకొని వారి అలనాపాలన చూస్తూ అందరికి ఆదర్శంగా నిలిచారాని విశ్వహిందూ పరిషత్ ద్వారా భారతదేశం నలుమూలల వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని పుట్టగుంట సతీష్ కుమార్ చేస్తున్న సేవా కార్యక్రమాలు సంతోషాన్ని కలిగించాయని ఇటువంటి సేవా కార్యక్రమం లో పాలు పంచుకోవడం సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిస్తు సతీష్ కుమార్ ను కొనియాడారు.

## క్రీడాకారులను అభినందించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బలరామకృష్ణ(బాలు)



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి భార్గవ్, డొక్కు శివశంకర్, గట కోటేశ్వరరావు లు నెల్లూరు జిల్లా విక్రమ సింహపురి యూనివర్సిటీలో మే 4 నుంచి జరుగబోయే దక్షిణ భారతదేశ పురుషుల సాఫ్టబల్ విశ్వవిద్యాలయాల క్రీడా పోటీలకు కృష్ణ యూనివర్సిటీ జట్టుకు ఎంపిక అవ్వడం పట్ల హనుమాన్ జంక్షన్ ప్రముఖ వైద్యులు నడిమింటి బాలరామకృష(బాలు) క్రీడాకారులను వారికి శిక్షణ అందించిన వ్యాయమ ఉపాధ్యాయుడు బొల్లెద్దు భాగ్యరాజుని అభినందించారు. ఈ సందర్భంగా బలరామకృష్ణ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా ఆరోగ్యాన్ని అందించే క్రీడల్లో పాల్గొనడం మంచిదని, ఈ ముగ్గురు విద్యార్థులు నెల్లూరు విక్రమ సింహపురి యూనివర్సిటీలో జరగబోవు సాఫ్ట్బాల్ క్రీడా పోటీలలో రాణించాలని, వారి తల్లిదండ్రులకు వారి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## ఇవిన్ అషర్ పేపర్ ప్లేట్స్ మ్యానుఫ్యాక్టరింగ్ యూనిట్ ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): స్థానిక ఎన్జీవోఎస్ కాలనీలో ఇవిన్ అషర్ పేపర్ ప్లేట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రొప్రైటర్ బబ్లు ఏర్పాటుచేసిన మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ పేపర్ ప్లేట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తక్కువ ధరలకే ఇక్కడ మనకు కావాల్సిన పేపర్ ప్లేట్లు లభిస్తాయని అలాగే 20 కిలోమీటర్ల వరకు ఫ్రీ డెలివరీ సౌకర్యం కూడా కలదని ఈ అవకాశాన్ని నంద్యాల మరియు నంద్యాల చుట్టుపక్కల ప్రాంతం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు అనంతరం ప్రొప్రైటర్ బబ్లు ను ఫయాజ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వాకా శివ శంకర్ యాదవ్ , అజ్మీర్ , గుద్దేటి వెంకటేశ్వర్లు , జెపి , బ్యాంకు తిమ్మయ్య , బద్రి శెట్టి రవి , నాగరాజు , మున్నా , ఓబులేసు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ ను కలిసిన శింగనమల వైసీపీ నాయకులు



అనంతపురం, శుభోదయం న్యూస్: శింగనమల నియోజకవర్గం వైయస్సార్సీపి ఇన్చార్జిగా డాక్టర్ సాకే శైలజనాథ్ గారిని నియమితులైన సందర్భంగా అనంతపురం జిల్లాకు వచ్చిన సందర్భంగా వారి నివాసం నందు డాక్టర్ సాకే శైలజనాథ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇవాళ శి%శీ%గనమల మండలం వైఎస్ఆర్ సీపీ నాయకులు కలిశారు. వైయస్సార్సీపి ఇంచార్జ్ సాకే శైలజనాథ్ గారికి పుష్పగుచ్చం అందజేశారు అభినందించారు అనంతరం మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ శి%శీ%గనమల మండల నాయకులతో పార్టీ బలోపేతంపై నాయకులతో కాసేపు చర్చించారు వారు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనను శింగనమల నియోజవర్గం ఇన్చార్జిగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగనన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు శింగనమల నియోజవర్గానికి నన్ను ఇన్చార్జిగా తనను పార్టీ అధిష్టానం ఇన్చార్జిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేసినారు. శి%శీ%గనమల నియోజకవర్గం ఇన్చార్జి శైలజనాథ్ వారు మాట్లాడుతూ సింగనమల నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల్లో తన పూర్తి సహకారం ఉంటుందని కార్యకర్తలకు తెలియజేశారు రాబోయే రోజుల్లో ప్రతి మండలాల్లో పర్యటిస్తానని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు నూర్ మహమ్మద్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, వైసిపి నాయకులు బండి శ్రీనివాసులు, వైయస్సార్సీపి జిల్లా యువజన విభాగం కార్యనిర్వహ సభ్యుడు జెల్లీ గోపి యాదవ్, జిల్లా మాజీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు పీజీ నల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

## భూ అక్రమణదారులపై కఠిన చర్యలు తప్పవు! మర్రిపూడి గ్రీవెన్స్ లో వెల్లడించిన: మంత్రి స్వామి 49 వేల కోట్లతో అమరావతి పునః నిర్మాణ పనులు



టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) : కొండపి నియోజకవర్గం మర్రిపూడిలో శనివారం జరిగిన గ్రీవెన్స్ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొనడం జరిగింది. ఈ క్రమంలో మంత్రి స్వామి మాట్లాడుతూ భూ ఆక్రమణదారులపై ఫిర్యాదులు అందినట్లయితే విచారణ జరిపి నిజమని తేలితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఇదిలా ఉండగా గ్రీవెన్స్ సెల్ ప్రత్యేకత గురించి ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ క్రమంలో 250 కి పైగా రెవిన్యూ సమస్యలు ప్రజల నుండి స్వీకరించడం జరిగిందని వాటిలో 100కి పైగా



రెవిన్యూ సమస్యలే ఉన్నాయని ఈ విషయంపై సంబంధిత జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. మరో 70 ఇతర వినతులు 15 రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. ప్రధానంగా గ్రామీణ నీటి సరఫరా విద్యుత్ వంటి సమస్యలు కూడా త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ నెల 5వ తేదీ సోమవారం పొన్నూరులో రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేయడం జరిగింది. ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహిస్తున్నారని ఐ వి ఆర్ ఎస్ ద్వారా కాల్ చేసి ప్రజల నుండి ఉత్తర ప్రత్యుత్తరాలు స్వీకరిస్తున్నారన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి లక్ష్యం అన్నారు. ఈ క్రమంలో 49 వేల కోట్లతో అమరావతికి పునరుర్జీవనం మొదలైందన్నారు. ప్రధాని మోదీ సీఎం చంద్రబాబు విజన్ ప్రపంచస్థాయి నగరంగా అమరావతి రూపుదిద్దుకోవడం తధ్యమన్నారు. అమరావతి పోలవరం నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారుతాయని మంత్రి స్వామి పేర్కొన్నారు.

# కుల గణనపై మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ నరేంద్రమోదీకి ధన్యవాదాలు



(శుభోదయం న్యూస్) మే 3 బాపట్ల పట్టణం : కుల గణనపై మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ మరియు కాంగ్రెస్ కపటత్వాన్ని బహిర్గతం చేస్తూ ప్రకటనభారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నుండి గర్వించదగ్గ నాయకులుగా రాబోయే జాతీయ జనాభా లెక్కల్లో కుల గణనను చేర్చాలనే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం తీసుకున్న మైలురాయి నిర్ణయాన్ని ఓబీసీ మోర్చా హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నది ఈ సాహసోపేతమైన మరియు పారదర్శకమైన చర్య సామాజిక న్యాయం సమాచార విధాన రూపకల్పన మరియు భారతదేశ సామాజిక వ్యవస్థను బలోపేతం చేయడం వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది ఇది బిజెపి నిబద్ధతభారతదేశంలో చివరి సమగ్ర కుల గణనను బ్రిటిష్ ప్రభుత్వం 1931లో నిర్వహించింది. అప్పటి నుండి షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల డేటా తప్ప, జాతీయ స్థాయిలో అధికారిక కుల గణన జరగలేదు దశాబ్దాలుగా ఖచ్చితమైన డేటా లేకపోవడం ఇతర వెనుకబడిన తరగతులు మరియు ఇతర అణగారిన వర్గాలకు సంక్షేమ విధానాలను రూపొందించడం మరియు అమలు చేయడంలో ఆటంకం కలిగించింది 94 సంవత్సరాల తర్వాత ఈ ప్రక్రియను పునరుద్ధరించాలనే మోడీ ప్రభుత్వ నిర్ణయం పారదర్శకత నిబద్ధత కు నిదర్శనంకాంగ్రెస్ ఎన్నో అంశాలు మూలన పెట్టింది కాంగ్రెస్ దశాబ్దాల రాజకీయ అవకాశవాదాన్ని సమాజం బహిర్గత పరచాలి కుల గణన అంశంపై కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేసే ప్రయత్నం చేసింది అధికారంలో వున్నపుడు కుల గణన వైపు చూడకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పదే పదే కుల గణన డిమాండ్ను రాజకీయ నినాదంగా ఉపయోగించుకుంది, దానిని మ్యానిఫెస్టోలు మరియు ప్రజా ర్యాలీలలో హామీ ఇచ్చింది, అయితే అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరంతరం అమలు చేయడంలో విఫలమయ్యాయి2010లో %ఖూా% హయాంలో కుల గణనను పరిగణనలోకి తీసుకోవడానికి మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేశారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి, పారదర్శక గణన కాకుండా సర్వేను మాత్రమే నిర్వహించాలని ఎంచుకుని సమాజాన్ని మోసం చేసింది సామాజిక ఆర్థిక మరియు కుల గణన నుండి వచ్చిన డేటా ఎప్పుడూ పూర్తిగా విడుదల కాలేదు మరియు స్పష్టత మరియు పారదర్శకత లేకపోవడం వల్ల ఈ ఆలోచన దెబ్బతిందికాంగ్రెస్ మరియు దాని కూటమి భాగస్వాములు కుల గణనను కేవలం రాజకీయ సాధనంగా ఉపయోగించుకున్నాయి అనే విషయం అందరు గమనించాలిఅణగారిన వర్గాల సంక్షేమం కోసం నిజమైన ఉద్దేశ్యంతో ఎప్పుడూ కాంగ్రెస్ పని చేయలేదు % ని ఉపయోగించలేదని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సరిగ్గా ఎత్తి చూపారుమోడీ ప్రభుత్వం అధికారిక జనాభా గణన కుల గణన తో నిర్మాణాత్మక పారదర్శక మరియు చట్టబద్ధమైన రీతిలో నిర్వహించబడుతుందని తెలుస్తున్నదిఐక్యత సంక్షేమం మరియు సామాజిక సామరస్యమే బిజెపి విధానంసంక్షేమ పథకాలు సామాజిక న్యాయం మరియు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ఖచ్చితమైన డేటా అవసరమని మేము విశ్వసిస్తున్నాము జాతీయ జనాభా లెక్కల్లో కుల గణనను చేర్చడం ద్వారా విధాన రూపకల్పన మరియు అందరి అభివృద్ధి మాటలలో కాకుండా వాస్తవంలోకి వెళ్లనున్నది ఇది సామాజిక నిర్మాణం కు ఆటంకాలు తొలగిస్తుంది వనరులను మరియు ప్రాతినిధ్యాన్ని నిజంగా అవసరమైన చోట నిర్దేశించడానికి సహాయపడుతుందివిచ్ఛన్నకర ఆలోచనలతో విభజనను నాటిన కాంగ్రెస్ మాదిరిగా కాకుండా బిజెపి అందరికీ ఐక్యత పారదర్శకత మరియు అభివృద్ధి కోసం నిలుస్తుంది. ఆర్థికంగా బలహీన వర్గాలకు 10% రిజర్వేషన్లను అమలు చేయడం ద్వారా సామాజిక వైరుధ్యాలకు కారణం కాకుండా లక్షలాది మందికి ప్రయోజనం చేకూర్చడం ద్వారా %చీణూ% ప్రభుత్వం ఇప్పటికే సామాజిక న్యాయం పట్ల తన నిబద్ధతను ప్రదర్శించింది.కుల గణన నిర్వహించాలనే మోడీ ప్రభుత్వ నిర్ణయం ఒక చారిత్రాత్మక మరియు సాహసోపేతమైన అడుగు, ఇది అణగారిన వర్గాలకు సాధికారత కల్పిస్తుంది, దేశం యొక్క సామాజిక మరియు ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తుంది మరియు కాంగ్రెస్ పార్టీ యొక్క సుదీర్ఘ అవకాశవాదం మరియు నిష్క్రియాత్మక చరిత్రను బహిర్గతం చేస్తుంది. సంకుచిత ప్రయోజనాలకు అతీతంగా పైకి లేచి, దేశ నిర్మాణం యొక్క నిజమైన స్ఫూర్తితో ఈ జాతీయ జన గణన కు మద్దతు ఇవ్వాలని మేము అన్ని రాజకీయ పార్టీలను మరియు వివిధ వర్గాలను మేధావులను కోరుతు శ్రీ నరేంద్ర మోదీ గారికి ధన్యవాదములు తెలియచేస్తున్నాముసబ్కా సాథ్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ సబ్కా ప్రయాస్ కలిసి మరింత న్యాయమైన మరియు సమగ్ర భారతదేశం వైపు %జఝుశ్రీ% ముందుకు సాగాలి అని ఓబీసీ మోర్చా పిలుపునిస్తున్నదికొక్కిలిగడ్డ శ్రీనివాసరాజుఅధ్యక్షులు బాపట్ల బీజేపీఓబీసీ మోర్చా

ఆంధ్రప్రదేశ్ స్టేట్

## : మే 20న సింగరేణిలో సార్వత్రిక సమ్మె

## హెచ్ఎంఎస్, ఐఎఫ్టియు, టి ఎస్ యు ఎస్, ఏఐ ఎఫ్ టి యు, టి ఎన్ టి యు సి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు



గోదావరిఖని, టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) : మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా బొగ్గు గనులను అమ్మకానికి పెట్టిందని బొగ్గు పరిశ్రమను సజీవంగా సమాధి చేస్తుందని సింగరేణిలో కొత్త బావులకు అనుమతించకుండా కట్టడి చేస్తున్నదని,బొగ్గుకు రేటును పెంచుకోకుండా అడ్డుపడుతుందని ప్రవేటు ఆధానిల బొగ్గును అధిక ధరకు కొనుగోలు చేస్తున్నదని అంబానీ,ఆదాని లాంటి మోడీ మిత్రులకు దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నదని ఇందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడుల ను తీసుకు వచ్చిందని బొగ్గు పరిశ్రమ రక్షణ కోసం సింగరేణి బొగ్గు గనులను కాపాడుకునేందుకు మే 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో సింగరేణి గని కార్మికులు పాల్గొనాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు.గోదావరిఖని హెచ్ ఎం ఎస్ కార్యాలయంలో జరిగిన సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక సమావేశంలో హెచ్ ఎం ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఐ ఎఫ్ టీ యు. రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, టీ ఎస్ యు ఎస్. రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, ఏ ఐ ఎఫ్ టీ యు. రాష్ట్ర అధ్యక్షులు జి రాములు, టి ఎన్ టి యు సి. రాష్ట్ర నాయకులు ఏడుకొండలు మాట్లాడుతూ 10 కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పరిశ్రమల రక్షణకోసం,ఉద్యోగ భద్రతకోసం,అసంఘటిత రంగ కార్మికులకు నెలకు 26వేల రూపాయల వేతనం చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమానవేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జరుగు సార్వత్రిక సమ్మెకు లో సింగరేణి కార్మికులు పాల్గొన విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమ్మె పిలుపులో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక భాగస్వామిగా ఉందని మే 20న సార్వత్రిక సమ్మెలో పాల్గొనాల్సిన అవసరం సింగరేణి కార్మికులకు ఉందని గుర్తు చేశారు.సార్వత్రిక సమ్మెలో పిలుపులో ఏఐటియుసి, ఐఎన్టీయూసీలు భాగస్వాములుగా ఉన్నందున సింగరేణిగని కార్మికుల ను భాగస్వాములను చేసేందుకు సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి,ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీలు ముందుకు రావాలని అన్నికార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెను విజయవంతం చేసేందుకు పూనుకోవాలనివారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు జక్కుల నారాయణ, ఈ నరేష్, సారయ్య, ఎం రాయమల్లు, కుమారస్వామి,ఐ రాజేశం, జి మల్లేశం, ప్రసాద్ రెడ్డి, ఎస్ రవీందర్, రాజిరెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏ ఐ వై ఎఫ్ 66 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ 66 వ ఆవిర్భావ దినోత్సవపురస్కరించుకొని ఏ ఐ వై ఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శిలు మారోజునరసింహాచారి, సుద్దాల సాయికుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో యువకులను సమీకరించి వీరోచితమైన పోరాటం చేసిన ఏకైక యువజన సంఘం ఏ ఐ వై ఎఫ్ భగత్ సింగ్ స్ఫూర్తిని నింపుకొని నేటికీ అనేకమైన ఉద్యమాలు చేస్తూ,విద్య,వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని,ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం,పని హక్కును ప్రాధమిక హక్కుగా గుర్తించాలని,సమగ్ర యువజన విధానం కోసం,ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్ ను రూపొందించి,అమలు చేయాలని అన్నారు, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని,దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ఏ ఐ వై ఎఫ్ పోరాటాలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భూష శివ, చంద్రమౌళి, పూడూరు నరేష్ బాలగోని మచ్చగిరి ఎంగేజ్ ప్రశాంత్ ఉయ్యాల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## బిల్ల శ్రీకాంత్ కు శ్రమశక్తి అవార్డు



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): శనివారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన శ్రమశక్తి అవార్డు వరంగల్ తూర్పు నియోజకవర్గం కిలా వరంగల్ ప్రాంతమునకు చెందిన బిల్లా శ్రీకాంత్ కు ఈసందర్భంగా హైదరాబాద్ లో శ్రమశక్తి ఇచ్చిన సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు లు తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాలువా బొకేతో ఘనంగా సన్మానించారు అనంతరం సారన్న మాట్లాడుతూ మరెన్నో అవార్డులు అందుకోవాలని ఉన్నతమైన స్థానంలో ఉండి మరెన్నో సమాజసేవ చేయాలని కోరినారు బిల్లా శ్రీకాంత్ ఒక ఒక ప్రజాసేవ నాయకుడిగా గుర్తింపు పొందిన వ్యక్తిగా పరిగణించారు ఈ కార్యక్రమంలో బస్వరాజు శిరీష శ్రీమాన్ మాజీ కార్పొరేటర్ తత్తర లక్ష్మణ్, దామెర సర్వేశం,జన్ను రవి, సీనియర్ నాయకులు గోరంటల రాజు,కరాటప్రభాకర్,చాగంటి శ్రీనివాస్ ఐ ఎన్ టి యు సి చంద్రమౌళి, శ్రీధర్, ప్రభాకర్ కార్యకర్తలు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో

## పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్



సంస్థాన్ నారాయణపురం మే 3 (శుభోదయం న్యూస్): సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు చుక్క అనిల్ వివాహం ఏపూర్ గ్రామానికి చెందిన వలిగొండ స్వాతి తో గుడిమల్కాపూర్ లోని బాలాజీ పంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ డాక్టర్ ఆర్.బి.రాములు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు రేవనపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ దారం సురేష్ ని పరామర్శించిన రాష్ట్ర మంత్రి సీతక్క



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):కేసముద్రం మండలం పెనుగొండ గ్రామపంచాయతీ పరిధిలో కట్టుగుడానికి చెందిన ములుగు సిఐ దారం సురేష్ తండ్రి దారం వెంకటేశ్వర్లు ఇటీవలే మృతిచెందగా శనివారం నాడు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,గూగులోత్ దస్రు నాయక్,బండారు వెంకన్న,కదిరే సురేందర్, కురెల్లి సతీష్,సిహెచ్ వసంతరావు,గ్రామ కమిటీ అధ్యక్షుడు కట్టయ్య,కాకి విజయ,వీర రెడ్డి,రావుల కొమరయ్య,కనకాల కొమరయ్య,కోయడి అశోక్, ధరం శ్రవణ్,మంగ గణేష్,శేఖర్ రెడ్డి,కనుకుల రాంబాబు,తోట అఖిల్, కార్యకర్తలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు పాడిగేదే మృతి....



అడ్డగూడూర్ (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో పాడి గేదే మృతి చెందింన సంఘటన శనివారం చోటు చేసుకుంది. బాధిత రైతు చిన్నబోయిన ప్రహేలాద తెలిపిన వివరాల ప్రకారం రోజు వారీగా శనివారం ఉదయం పాడి గేదె మేతకు వెళ్లి మేసుకుంటూ నిన్న రాత్రి వచ్చిన ఈదురు గాలులకు పొలంలో సర్వీస్ వైరు తెగిపడడంతో ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగకి తలిగి పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందిందని రైతు కన్నీరు మున్నీరుగా విలపించాడు. గేదె విలువ సుమారుగా 80,000/- రూపాయలు విలువ ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకొని నష్ట పరిహారం ఇవ్వాలని బాధిత రైతు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## శ్రీయోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నూతన చైర్మెన్ ప్రమాణ స్వీకారం....




అడ్డగూడూర్ (శుభోదయం న్యూస్) : తుంగతుర్తి నియోజకవర్గంలోని అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నూతన చైర్మెన్ మరియు ధర్మకర్తలుగా నేడు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని స్వామి ఆలయ సన్నిధిలో పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, రేఖ ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రేఖ బోయలపల్లి, అడివెంల మాజీ సర్పంచ్ మడ్డి పద్మ, టీపీసీసీ రాష్ట్ర నాయకులు గూడెపు నాగరాజు, తుంగతుర్తి నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు వేడుకలు



**మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్): మంగపేట మండలంలో శ్రీ కాకులమర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు సందర్బంగా మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం కస్తూరిబాయి వృద్ధాశ్రయంలో కేక్ కట్ చేసి పండ్లు స్వీట్ పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ,జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ,పి ఎ సి ఎస్ చైర్మన్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్ ,మండల సీనియర్ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య,వాలీబాబా, తడూరి రఘు ,మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, మేడారం మాజీ ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు ,జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, మండల నాయకురాలు పార్వతి, అన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు సోషల్ మీడియా వారియర్స్, వివిధ హెూదాలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.**

# మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) మే 3 : గజ్వేల్ నియోజకవర్గంలో పంపిణీకి సిద్ధంగా ఉన్న 800 లకు పైగా కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీని మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బాగనోల్ల విజయ మోహన్, వైస్ చైర్మన్ ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం వర్గల్ లో తహసిల్దార్ బాలరాజుతో కలిసి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. పేదల సంక్షేమం సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం కాగా, రాష్ట్రంలో ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఈ రోజుల్లో పేదింటి ఆడపిల్ల పెళ్లి చేయడం ఎంత కష్టమో ప్రతి ఒక్కరికి తెలిసిందేనని, అయితే దీన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆడపడుచు కానుకగా కళ్యాణ లక్ష్మి నిధులు మంజూరి చేసినట్లు చెప్పారు. అలాగే త్వరలోనే అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరీ చేస్తుండగా, ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను పేదలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల నర్సారెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## : మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపుల్ సెక్రటరీ, ఇండోర్ కలెక్టర్ పరికిపండ్ల నరహరి గోదావరిఖనిలో పర్యటన



రామగుండం, మండలం రిపోర్టర్- తిరుపతి, శుభోదయం న్యూస్) : ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, దేవమ్మ ల కుమారుడు వెంకటేష్ - వరలక్ష్మి లకు ఇటీవల కూతురు జన్మించగా, శనివారం ఎన్ టి పి సి శాలపల్లి లోని వెంకటేష్ అత్తవారి ఇంటికి మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపుల్ సెక్రటరీ, ఇండోర్ కలెక్టర్ పరికిపండ్ల నరహరి విచ్చేసి లక్ష్మణ్ మనవరాలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారి పాప ఆయురారోగ్యాలతో ఉండాలని, మంచి ప్రయోజకురాలు కావాలని కోరుకున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపుల్ సెక్రటరీ, ఇండోర్ కలెక్టర్ పరికిపండ్ల నరహరి వెంట ఆలయ కమిటీ టీమ్ మల్క రామస్వామి, మిట్టపల్లి రాజేందర్, కన్నం వెంకటేష్, బిట్టు,ఈర్ల శ్రీనివాస్,కొంకటి సిద్ధు,కొంకటి పూలే బాబు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## : కాకులమర్రి లక్ష్మణ్ బాబు జన్మదిన సందర్భంగా జ్యూస్ పంపిణీ చేసిన జై భీమ్ రామ్మోహన్



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండలం రాజుపేట గ్రామంలో ఘనంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు జన్మదిన వేడుకలు నిర్వహించిన బిఆర్ఎస్ యువ నాయకులు జై భీమ్ రామ్మోహన్ జన్మదిన కార్యక్రమంలో భాగంగా జ్యూస్ పంపిణీ చేయడం జరిగింది. తదుపరి జై భీమ్ రామ్మోహన్ మాట్లాడుతూ ములుగు జిల్లా పరిసర ప్రాంత ప్రజలకు తాను ఒక ఆపద్బాంధవుడు కష్టాల్లో ఉన్న ప్రజలను నేనున్నానంటూ భరోసాగా నిలుస్తూ ఆర్థిక సహాయాన్ని ఎన్నో వందల కుటుంబాలకి అందించిన గొప్ప మానవతావాది ఆయన ఒకవైపు ప్రజా సంక్షేమం మరోవైపు పార్టీ క్యాడర్ను సమర్థవంతంగా నడిపిస్తూ నాయకుడిలా బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లవేళలా ధైర్యంగా నిలుస్తూ సేవకుడిలా ప్రజలకు అనుక్షణం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న అతి అరుదైన నాయకులలో ఒకరిగా పేరు పొందిన వారు కాకులమర్రి లక్ష్మణ్ బాబు జన్మదిన వేడుకలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనగొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజపేట గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

## బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిలా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు జన్మదిన వేడుకలు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.. కన్నాయిగూడెం బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యములో కేకు కట్ చేసి కాకులమర్రి లక్ష్మణ్ బాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్బంగా బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు నిండు నూరేళ్ళు ఆయురా ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు కార్యక్రమములో బి ఆర్ఎస్ పార్టీ కన్నాయిగూడెం మండల కమిటీ యూత్ మండల కమిటీ ఎస్ సి సెల్ మండల కమిటీ సోషల్ మీడియా వారియర్స్ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీలు తదితర హెూదా వాళ్ళులు పాల్గొన్నారు.

శుభోదయం

## సంపాదకీయం

# చివరకు కులగణన వైపే మొగ్గు

## (విశ్లేషణ)

కులగణన ప్రతిపాదనపై గత కొన్నేళ్లుగా కారాలూ మిరియాలూ నూరుతూ వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎట్టకేలకు తన వైఖరి మార్చుకుంది. వచ్చే జనగణనతోపాటే కులగణన కూడా చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ బుధవారం నిర్ణయించటం దేశ చరిత్రలో ఒక కీలకమైన మలుపు. అయితే ఇప్పటికే అయిదేళ్లుగా వాయిదా పడుతూవస్తున్న జనగణన ఎప్పుడు ప్రారంభిస్తారన్న అంశంలో స్పష్టత లేదు. స్వాతంత్ర్యానంతరం అణగారిన కులాలు సైతం విద్యావకాశాలను అందుకోవటం, ఉన్నతోద్యోగాలు సాధించటం వంటి పరిణామాల కారణంగా ఆ వర్గాల్లో చైతన్యం పెరిగింది. జనాభా దామాషా ప్రాతిపదికన అవకాశాలు దక్కటం లేదన్న అసంతృప్తి ఎక్కువైంది. అందుకే కులగణన జరపాలన్న డిమాండ్ ముందుకొచ్చింది. దేశంలో దీన్ని మొట్టమొదట స్వాగతించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. **2021**లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కులగణన జరపాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానంచేసి పంపింది. **2024** జనవరిలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వేగవంతంగా, శాస్త్రీయంగా కులగణన నిర్వహించారు. బిహార్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు సైతం కులగణన చేశాయి. అయితే బీజేపీ మొదటినుంచీ ఈ డిమాండును వ్యతిరేకించింది. **2021** జులై **20** నాడు పార్లమెంటులో సభ్యులు అడిగిన ప్రశ్నకు జవాబిచ్చిన ఆనాటి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ 'జనగణనలో ఎప్పటిలా ఎస్సీ, ఎస్టీ వర్గాల జనాభా లెక్కల సేకరణ మినహా ఇతర కులాల లెక్కింపు జరపరాదన్నది కేంద్రప్రభుత్వ విధానపరమైన నిర్ణయం' అని ప్రకటించారు.బయట ఎక్కడా నేరుగా కులగణనను వ్యతిరేకిస్తూ బీజేపీ నేతలు ప్రకటనలు చేయకపోయినా, సమాజాన్ని విచ్ఛిన్నం చేయటానికి కాంగ్రెస్ కులాన్ని ఉపయోగించుకుంటున్నదని విమర్శించేవారు. మొన్నటికి మొన్న పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు నావికాదళ లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్‌ను మతం ఏమిటో కనుక్కుని కాల్చిచంపటాన్ని ప్రస్తావించి 'వారడిగింది మతం... కులంకాదు' అని ఛత్తీస్‌గఢ్ బీజేపీ ట్వీట్ చేసింది. అయితే కులగణన చేయటమే సరైందని ఆరెస్సెస్ భావిస్తున్నదని రెండు నెలల క్రితం ఒక ఆంగ్లపత్రిక వెల్లడించినప్పటినుంచీ దీనిపై కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకోవచ్చన్న అంచనాలు మొదలయ్యాయి.జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా జరిగితే దేశంలో దాదాపు వందేళ్ల తర్వాత ఆ ప్రక్రియ మళ్లీ అమల్లోకొచ్చినట్టవుతుంది. ఆఖరుసారి వలస పాలకుల హయాంలో **1931**లో కులాలవారీ జనాభా లెక్కేశారు. అప్పట్లో **4,147** కులాలున్నట్టు తేల్చారు. **1901**లో ఈ సంఖ్య **1,646**. తర్వాత **1941**లో కూడా కొంతవరకూ జనాభా లెక్కల్లో కులాన్ని గణించారుగానీ రెండో ప్రపంచయుద్ధ కారణంగా మధ్యలోనే ఆగిపోయింది. స్వాతంత్ర్యానంతరం ఎస్సీ, ఎస్టీల వివరాలు మాత్రమే సేకరిస్తున్నారు. పీపుల్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు **1992**లో జరిపిన ఒక సర్వే ప్రకారం దేశంలో **4,635** కులాలున్నాయి.**2010**లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కులగణన నిర్వహిస్తామని వాగ్దానం చేశారు. అనంతరం సాంఘికార్థిక సర్వేకింద **2011-12** మధ్య ఆ లెక్కలు తీశారు. కానీ ఆ డేటాను బయటపెట్టలేదు. ఇటీవల జనగణనపై కాంగ్రెస్ పట్టుబట్టడం మొదలైంది. మతంపై ప్రధానంగా కేంద్రీకరించే బీజేపీ ఇందుకు ససేమిరా సమ్మతించబోదని, అందువల్ల ఎన్నికల్లో కులగణన తనకు ప్రధాన ఆయుధంగా మారుతుందని ఆ పార్టీ భావించింది. కానీ బీజేపీ హఠాత్తుగా మనసు మార్చుకోవటంతో కాంగ్రెస్‌కు చెప్పుకోదగ్గ నినాదం లేకుండా పోయింది.అణగారిన కులాలు అడిగాయని కాదు... కులం ఒక వాస్తవం అయినప్పుడూ, సమాజంపై దాని ప్రభావం అమితంగా వున్నప్పుడూ ఎవరి సంఖ్య ఎంతో తేల్చటం ప్రభుత్వాల బాధ్యత. ఇన్నాళ్లూ దాన్ని విస్మరించారు. ఇందువల్ల రెండు రకాల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సంక్షేమ ఫలాలు లక్షిత వర్గాలకు సరిగా చేరటం లేదు. ఇప్పటికీ విద్యాగంధం అంటని, ప్రభుత్వ పథకాల సంగతే తెలియని కులాలవారు గణనీయంగావున్నారు.ఫలితంగా బడ్జెట్‌లలో గర్వంగా ప్రకటించుకునే పథకాలు ఆచరణలో నిరుపయోగం అవుతున్నాయి. ఇక ఇంద్ర సాహ్నీ కేసులో రిజర్వేషన్లు **50** శాతం మించరాదన్న సుప్రీంకోర్టు నిర్ణయం కోటా పెంపు ప్రయత్నాలకు అవరోధమవుతోంది. సమస్య వుందని ప్రభుత్వాలకు తెలిసినా, కొత్తగా తెరపైకొస్తున్న కులాలకు న్యాయం చేద్దామనుకున్నా అసాధ్యమవుతున్నది. అన్ని రంగాల్లోనూ ఆధిపత్య కులాల హవా కొనసాగుతోంది. సమయానుకూల నిర్ణయాలు తీసుకోవటంలో, గాలివాలుకు అనుగుణంగా దూసుకెళ్లటంలో బీజేపీ దరిదాపుల్లోకొచ్చే రాజకీయపక్షం మరొకటి లేదు. వాస్తవానికి గత లోక్‌సభ ఎన్నికల ముందూ... మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల సందర్భాల్లో కులగణనపై కేంద్రం నిర్ణయం ప్రకటిస్తుందని అందరూ భావించారు. అలాచేస్తే కాంగ్రెస్ డిమాండుకు తలొగ్గినట్టయ్యేది. పహల్‌గామ్ మారణకాండపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు మిన్నంటుతున్నవేళ కులగణన నిర్ణయం తీసుకోవటంతో అది తన ఘనతేనని కాంగ్రెస్ చెప్పుకునే పరిస్థితి లేకుండాపోయింది. పైగా కేంద్రంలో ఎక్కువకాలం అధికారంలోవున్నా కులగణన జోలికి పోకపోవటం... **2011-12**లో ఆ పని చేసినా దాన్ని సామాజికార్థిక సర్వేగా చెప్పటం ఆ పార్టీకి పెద్ద మైనస్. బిహార్ ఎన్నికలు సమీపిస్తున్నవేళ తీసుకున్నా తాజా నిర్ణయం నిస్సందేహంగా బీజేపీకి ఉపకరిస్తుంది. అయితే దీని వెంబడి రాగల ఇతరేతర డిమాండ్లతో ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుందన్నది చూడాలి.

# భారత్ ఎప్పుడు దాడి చేస్తుందో..! పాకిస్తాన్‌లో భయం భయం..
# రేషన్ సిద్ధం చేసుకోవాలంటూ అక్కడి ప్రజలకు ఆదేశాలు



పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ %-% పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. భారత్ ఎప్పుడు దాడి చేస్తుందోనని.. పాక్ ఆర్మీ భయాందోళనతో వణికిపోతోంది..ఈ క్రమంలోనే %బూజ% దగ్గర పాక్ బలగాలు పదేపదే కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడుతున్నాయి. కుప్వారా , బారాముల్లా, పూంచ్, అఖ్నూర్.. నౌషేరా సెక్టార్లలో పాక్ బలగాలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాయి. భారత సైన్యం ఎప్పటికప్పుడు పాక్ దాడులను తిప్పికొడుతోంది. భారత్‌తో యుద్ధ భయంతో గిల్గిట్ బాలిస్తాన్ ప్రాంతంలో భారీగా బలగాను మోహరించింది పాకిస్తాన్. పర్వత ప్రాంతాలకు బలగాలను తరలించారు.

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో.. భారత్ దాడి చేస్తుందన్న భయం

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో భారత్ దాడి చేస్తుందన్న భయంతో పౌరులకు సైనిక శిక్షణ ఇస్తున్నారు. పీవోకేలో బంకర్లు శుభ్రం చేస్తున్నారు. భారత్ ఏ క్షణమైనా దాడి చేసే అవకాశం ఉందని స్థానికులు రెండు నెలలకు సరిపడ నిత్యావసర వస్తువులు , మందులు సిద్ధం చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. యుద్దానికి సిద్ధంగా ఉండాలని పౌరులకు తెలిపారు. అంతేకాకుండా పీవోకేలో రిజర్వ్ బలగాలను కూడా రంగం లోకి దింపింది పాకిస్తాన్. ఉగ్రవాద శిక్షణా శిబిరాలకు నిలయంగా ఉన్న మదరాసాలను భారత సైన్యం టార్గెట్ చేస్తుందన్న అనుమానంతో పాకిస్తాన్ మూసేసింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 1000 మదరాసాలను 10 రోజుల పాటు మూసేశారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు తమ బంకర్లను శుభ్రం చేసుకుంటున్నారు. పీవోకేలో పిల్లలకు కూడా పాకిస్తాన్ సైన్యం ఆయుధ శిక్షణ ఇవ్వడం తీవ్ర కలకలం రేపుతోంది. తమ దేశం ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న మాట నిజమేనని ఒప్పుకున్నారు

నీలం వ్యాలీ మూత ..

పాకిస్తాన్‌లో నీలం వ్యాలీ అంటే టూరిస్టుల స్వర్గధామం అని పేరు. కాని పహల్గామ్ దాడి తరువాత నీలం వ్యాలీ మూత పడింది. టూరిస్టులు రాక నీలం వ్యాలీ వెలవెలబోయింది. దాదాపు 3 లక్షల మంది నీలం వ్యాలీని ప్రతి ఏటా సందర్శిస్తారు. కాని ఈ ప్రాంతంలో హెూటళ్లు ఖాళీ అయ్యాయి. పాక్ టాప్ టూరిస్ట్ ప్లేస్ ఇలా వెలవెలబోతోంది.భారత్ దాడి భయంతో బంకర్‌లో ఉన్న పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ బయటకు వచ్చారు. ఎల్‌వోసీ దగ్గర పాకిస్తాన్ బలగాలతో మాట్లాడారు. యుద్ద ట్యాంక్‌పై ఎక్కి పాక్ సైనికులను ఉద్దేశించి ప్రసంగించారు. భారత్ ఎలాంటి దాడి చేసినా తిప్పికొడతామని ప్రకటించారు. పాకిస్తాన్ ప్రధాని షాబాజ్ షరీఫ్‌తో పాటు ఇతర సెలబ్రిటీల సోషల్ మీడియా ఖాతాలపై భారత్ బ్యాన్ విధించింది.

భారత్ కన్నెర్ర..

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ విషయంలో భారత్ కన్నెర్ర చేస్తోంది. పాక్‌ను అన్ని విధాలా దెబ్బతీయడమే లక్ష్యంగా వ్యహప్రతివ్యూహాలు అమలు చేస్తోంది. పహల్గామ్ కుట్రకు ఫలితం అనుభవించాల్సిందేనని.. ఇప్పటికే భారత్ స్పష్టంచేసింది.. ప్రతీకారం ఊహించని విధంగా ఉంటుందని స్పష్టంచేసింది.అయితే భారత్ కూడా పాక్ ప్లాన్స్‌ను నిశితంగా పరిశీలిస్తోంది. దీనికోసం ఇప్పటికే బోర్డర్లో సెక్యూరిటీని కట్టుదిట్టం చేయడమే కాకుండా.. నిఘా వర్గాలను అలర్ట్‌గా ఉంచింది. పాకిస్తాన్ అణుకేంద్రాల దగ్గర ఏం జరుగుతోందో ప్రతీ క్షణం తెలుసుకుంటోంది భారత్.

# అష్టదిగ్బంధనంలో పాకిస్థాన్..
# తాజాగా మరో బిగ్ షాక్ ఇవ్వబోతున్న భారత్!



రహదారులే రన్‌వేలు. హైవే మైవే అంటూ భారతీయ ఎయిర్‌ఫోర్స్ చేస్తున్న కసరత్తులు పాకిస్థాన్ హడలెత్తిస్తున్నాయి. దానికి తోడు పాకిస్తాన్‌ను ఆర్థిక మిస్సైళ్లతో అతలాకుతలం చేయడానికి భారత్ భారీ ప్లాన్ చేసింది.

రెండంచెల చక్రవ్యూహంతో పాక్‌ని ఉక్కిరిబిక్కిరి చేయనుంది.

పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. భారతీయ వాయుసేన యుద్ధ విమానాలు రెక్కలు విప్పి గరుత్మంతుడిలా విరుచుకుపడడానికి సమాయత్తం అవుతున్నాయి. దీనికోసం కసరత్తులు షురూ చేశాయి. పాకిస్తాన్‌కు వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉత్తరప్రదేశ్ గంగా ఎక్స్‌ప్రెస్ హైవేపై ఫైటర్ జెట్లు, అత్యాధునిక యుద్ధ విమానాలు విన్యాసాలు చేస్తున్నాయి. విన్యాసాలు చేస్తున్న యుద్ధ విమానాల్లో రాఫెల్, మిగ్-29, మిరాజ్ -2000 ఉన్నాయి. ఈ యుద్ధ విమానాలను రాత్రి వేళల్లో కూడా ల్యాండ్ చేసేలా ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌లో గంగా ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మించారు. డే అండ్ నైట్ ఫైటర్ జెట్లు ఇక్కగి నుంచి టేకాఫ్ తీసుకోవచ్చు. ల్యాండ్ అవొచ్చు. ఉత్తర్‌ప్రదేశ్‌లో మొత్తం 4 ఎక్స్‌ప్రెస్‌వే ల్యాండింగ్ స్ట్రిప్‌లను ఏర్పాటు చేశారు. జాతీయ రహదారులను రన్‌వేలుగా మార్చి భారతీయ ఎయిర్‌ఫోర్స్ కసరత్తులు చేస్తుండడంతో పాకిస్తాన్ వెన్నులో వణుకుపుడుతోంది. యుద్ధం అంటే ఫైటర్ జెట్లు, ఆర్మీ, నేవీతో విరుచుకుపడడం మాత్రమే కాదు. ఆర్థిక దాడులతో కూడా పాకిస్తాన్‌ని అతలాకుతలం చేసేందుకు భారత్ ప్రణాళికలు రచిస్తోంది. ఆర్థికంగా చాలా బలహీనంగా ఉన్న పాక్‌పై.. ఫైనాన్షియల్స్ స్ట్రైక్స్‌తో భారత్ విరుచుకుపడితే.. ఆ దేశం పేకమేడలా కూలిపోవడం ఖాయం. పాక్‌పై రెండు ఆర్థిక అస్త్రాలు ప్రయోగించడానికి సన్నాహాలు చేస్తోంది భారత్. పాకిస్తాన్‌ను ఫైనాన్షియల్ టాస్క్‌ఫోర్స్ గ్రే లిస్ట్‌లో చేర్చడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది భారత్. ఉగ్రవాదానికి ఊతమిచ్చే అతి ప్రమాదకర దేశాలను బ్లాక్ లిస్ట్ జాబితాలోకి **FTF**చేరుస్తుంది. ఈ లిస్టులో ఉన్న దేశాలు.. అంతర్జాతీయ సంస్థల నుంచి నిధులు పొందడం చాలా కష్టం. ఈ దేశాలకు ముఖ్యంగా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, ప్రపంచ బ్యాంక్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్, యూరోపియన్ యూనియన్ వంటి సంస్థలు ఆర్థిక సాయం చేయవు. దీంతో పాకిస్తాన్‌లో టెర్రర్ నిధులకు అడ్డుకట్ట పడుతుంది. ఇక ఇటీవలే పాకిస్థాన్‌కు 7 బిలియన్ డాలర్లు మంజూరు చేసింది **FTF**. ఆ నిధులను అడ్డుకునేందుకు భారత్ ప్రణాళికలు రచిస్తోంది.ఇక మరోవైపు, పాకిస్తాన్ విమానాలకు భారత గగనతలాన్ని మూసివేసియడంతో, ఆ దేశం ఆర్థిక కష్టాలు ఎదుర్కుంటోంది. దక్షిణ ఆసియా, ఓషియానియా ప్రాంతాలకు వెళ్లే పాక్ విమానాలు చుట్టూ తిరిగి వెళుతున్నాయి. ప్రయాణ సమయంతో పాటు ఇంధన వినియోగం పెరగడంతో పాక్‌కి నడ్డి విరిగింది. ఇలా అన్ని రకాల వ్యూహాలతో పాక్‌ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది భారత్.

# భారత్‌తో దాయాది యుద్ధం..
# బలం కోసం పాక్ ప్రధాని కొత్త ఎత్తులు!




ఇస్లామాబాద్: పహల్గాం ఉగ్ర దాడిలో కారణంగా ఈ పాకిస్తాన్‌పై భారత్ తీవ్ర ఆగ్రహంతో ఉంది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా, పాక్ ఆర్మీ సైనికులు ఈ ఘటనలో భాగం కావడంతో దాయాదిపై దాడులకు భారత్ ప్లాన్ చేస్తోంది. సరిహద్దుల్లో పాక్ కవ్వింపు చర్యలకు చెక్ పెడుతూ.. ఎప్పటికప్పుడు భారత్ బలగాలు యుద్దానికి సిద్ధమవుతున్నాయి. దీంతో, భారత్ చర్యలపై భయంతో వణికిపోతున్న పాక్.. రక్షణ కోసం ప్రయత్నాలు చేస్తోంది. గల్ఫ్ దేశాలతో పాక్ ప్రధాని మంతనాలు జరుపుతున్నారు. వివరాల ప్రకారం.. పహల్గాం ఘటన తర్వాత పాకిస్తాన్‌కు భారత్ భయం పట్టుకుంది. భారత్ ఎప్పుడు, ఎలా దాడి చేస్తుందో తెలియక భయంతో వణికిపోతోంది. మరోవైపు.. దాడిని ప్రపంచ దేశాలు ఖండించాయి. అనేక దేశాలు భారత్‌కు మద్దతుగా నిలిచాయి. భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మద్దతు ఇస్తామని అగ్రరాజ్యం అమెరికా సైతం చేతులు కలిపింది. దీంతో, పాకిస్తాన్‌కు మరింత ఆందోళన పెరిగింది. ఈ నేపథ్యంలో పాక్ సర్కార్.. ప్రపంచ దేశాల సాయం చేతులు చాస్తోంది. సాయం చేయాలని పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ మంతనాలు జరుపుతున్నారు.

నేతలతో పాక్ ప్రధాని చర్చలు..

తాజాగా ప్రధాని షహబాజ్ షరీఫ్.. ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియో గుటెర్రస్‌తో మాట్లాడి రెండు దేశాల మధ్య ఘర్షణను తగ్గించాలని కోరారు. ఉద్రిక్తతలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, భారత్‌పై ఒత్తిడి తీసుకురావాలని అరేబియా, యూఏఈతో సహా ఇతర గల్ఫ్ దేశాధినేతలతో భేటీ అయ్యారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాయబారి హమర్ ఒబైద్ ఇబ్రహీం అల్ జాబీతో పాక్ ప్రధాని సమావేశమయ్యారు. కువైట్ రాయబారి నాసన్ రెహ్మాన్ జాసన్‌ను కూడా పాక్ ప్రధాని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పాక్ పీఎంఓ ఓ ప్రకటనలో.. పాకిస్తాన్‌లోని సౌదీ రాయబారి నవాఫ్ బిన్ సయిద్ అల్ మాలికితో షహబాబ్ సమావేశమైన ఫొటోను విడుదల చేసింది. ఈ సందర్భంగా దక్షిణాసియాలో శాంతి, స్థిరత్వం కోసం పాకిస్తాన్ కృషి చేస్తుందని ప్రధాని పునరుద్ఘాటించారని తెలిపింది. ఇదిలా ఉండగా.. భారత్ దాడుల నేపథ్యంలో పాకిస్తాన్ ఇప్పటికే చైనా, రష్యాలను అభ్యర్థించింది. ఈ దాడిపై నిష్పక్షపాత విచారణకు సహకరిస్తామని పాక్ చెప్పుకొచ్చింది.

పాక్‌కు మద్దతిచ్చే దేశాలు ఇవే..

ఇక, పాకిస్తాన్‌పై భారత్ దాడులు చేస్తే.. దాయాది కొన్ని దేశాలు మద్దతుగా నిలిచే అవకాశం ఉంది. చైనా, టర్కీ, అజర్ బైజాన్, బంగ్లాదేశ్, కొన్ని ముస్లిం లీగ్ దేశాలు పాక్‌కు అండగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. కశ్మీర్ విషయంలో పాకిస్తాన్‌కు టర్కీ సైతం మద్దతు తెలిపింది. ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ కు మద్దతుగా పలుమార్లు టర్కీ నిలిచింది. భారత్‌తో వైరం కారణంగా చైనా.. పాక్‌కు అండగా ఉండనుంది. ప్రస్తుతం భారతదేశంలో అంతగా సఖ్యతలేని బంగ్లాదేశ్ కూడా పాక్‌కు మద్దతుగా నిలిచి అవకాశం కనిపిస్తున్నట్లు అంతర్జాతీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎందుకంటే బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభంలో భాగంగా అక్కడ మారిన ప్రభుత్వం భారత్ కు అనుకూలంగా లేదు. కనుక ఈ దాయాది దేశం కూడా మనకు వ్యతిరేకంగా నిలిచి అవకాశం ఉంటుంది.




## ఢిల్లీకి భారీ ఉరుములతో వర్ష సూచన..
# అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



**న్యూఢిల్లీ,:** దేశ రాజధాని ఢిల్లీకి మరోసారి కేంద్ర వాతావరణ శాఖ ఉరుములతో కూడిన భారీ వర్ష సూచన చేసింది. శుక్రవారం తెల్లవారుజామున భారీ వర్షం, దుమ్ము తుఫాన్ బీభత్సం సృష్టించింది. 124 సంవత్సరాల తర్వాత అత్యంత భారీ వర్షం శుక్రవారం కురిసినట్లుగా వాతావరణ శాఖ తెలిపింది. ఇక శనివారం కూడా బీభత్సం సృష్టించొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంటకు 40-50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. శుక్రవారం కురిసిన భారీ వర్షానికి భారీ వృక్షాలు నేలకొరిగాయి. కార్లు ధ్వంసం అయ్యాయి. ఇక ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఒకే కుటుంబానికి చెందిన తల్లి, ముగ్గురు పిల్లలు మృతిచెందారు. రహదారులు ధ్వంసం అయ్యాయి. వందలాది వాహనాలు దెబ్బతిన్నాయి. ఇక విమానాల రాకపోకలకు అంతరాయం కలగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దాదాపు 500 విమానాల సర్వీసులు దెబ్బతిన్నాయి. దేశ రాజధానిలో శుక్రవారం 24 గంటల్లో 77 మి.మీ వర్షపాతం నమోదైనట్లుగా పేర్కొంది. 1901 తర్వాత మే నెలలో రెండో అత్యధిక వర్షపాతం ఇదేనని తెలిపింది. ఇక 2021, మే 20న 119.3 మి.మీ వర్షపాతం నమోదై రికార్డ్ సృష్టించింది. శుక్రవారం ఢిల్లీ వాసులంతా మెట్రో రైల్లోనే ప్రయాణం చేశారు.

# ఆలయంలో తొక్కిసలాట.. ఏడుగురు మృతి
## నిప్పుల గుండం తొక్కుతుండగా తోపులాట..



**న్యూఢిల్లీ,:** గోవాలో ఘోర విషాదం చోటు చేసుకుంది. శ్రీగావ్‌లోని శ్రీదేవి లయ్‌రయీ ఆలయంలో తొక్కిసలాట జరిగి ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 30 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఆలయంలో జాతర జరుగుతుండగా ఈ ఘటన జరిగింది. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఉదయం నిప్పుల గుండం తొక్కే తంతు మొదలు కావడంతో పెద్ద ఎత్తున భక్తులు ఇందులో పాల్గొన్నారు. ఒక్కసారిగా భక్తు రద్దీ పెరగడంతో భక్తుల మధ్య తోపులాట జరిగింది. భక్తులు ఒకరినొకరు తోసుకుంటూ ముందుకు సాగే క్రమంలో తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడంతో పాటు చాలా మంది భక్తులు గాయాలపాలయినట్టు తెలుస్తుంది. ఇక స్థానిక భక్తుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది. పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నం చేశారు. గోవాలో ఘోర విషాదం చోటు చేసుకుంది. శ్రీగావ్‌లోని శ్రీదేవి లయ్‌రయీ ఆలయంలో తొక్కిసలాట జరిగి ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 30 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఆలయంలో జాతర జరుగుతుండగా ఈ ఘటన జరిగింది. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఉదయం నిప్పుల గుండం తొక్కే తంతు మొదలు కావడంతో పెద్ద ఎత్తున భక్తులు ఇందులో పాల్గొన్నారు. ఒక్కసారిగా భక్తు రద్దీ పెరగడంతో భక్తుల మధ్య తోపులాట జరిగింది. భక్తులు ఒకరినొకరు తోసుకుంటూ ముందుకు సాగే క్రమంలో తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడంతో పాటు చాలా మంది భక్తులు గాయాలపాలయినట్టు తెలుస్తుంది. ఇక స్థానిక భక్తుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది. పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నం చేశారు.

## కాళేశ్వరంపై ఎన్‌డిఎ నివేదిక అధ్యయనానికి ఐదుగురితో కమిటీ



హైదరాబాద్: కాళేశ్వరం ప్రా జెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఎ) నివేదికను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో ని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిలపై నే షనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఎ) నివేది క అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురు ఉన్నతాధికారులతో కమిటిని ఏర్పాటుచేసింది. ఈమేరకు నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జ ఉత్తర్వులు జారీచేశారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన అధ్యయన కమిటిలో నీటిపారుదలశాఖ ఈఎన్‌సి(జనరల్), ఈఎన్‌సి(ఒఅండ్‌ఎం), రామగుండం చీఫ్ ఇంజినీర్, చీఫ్ ఇంజినీర్ సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్, చీఫ్ ఇంజినీర్ క్వాలిటీ కంట్రోల్ ఉన్నారు. కమి టిలోని ఈ ఐదుగురు అధికారులు స్వయంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిలను సం దర్శించి నిశితంగా పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించింది. బ్యారేజిల పరిరక్షణ, స్ట్రక్చరల్ ఇంటిగ్రిటిలను ప్రత్యేకంగా పరిశీలించాలని, సమగ్రంగా అధ్యయన నివేదికను ప్రభుత్వానికి అందించాలని స్పష్టం చేసింది.ు


## సింహాచలం దుర్ఘటన
## విచారణలో వెలుగు చూస్తున్న కీలక అంశాలు ఇవే



**అమరావతి,:**సింహాచలం ఆలయంలో చందనోత్సవం నాడు గోడ కూలిన ప్రమాదంలో ఏడుగురు భక్తులు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం విచారణ నిమిత్తం ఐఏఎస్ అధికారి సురేశ్ కుమార్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీని నియమించగా, ఆ కమిటీ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్, దేవాదాయ శాఖ, కాంట్రాక్టర్ ఈ దుర్ఘటనకు బాధ్యులేనని ప్రాథమిక విచారణలో తేలినట్లు తెలుస్తోంది. కింది నుండి పైవరకూ సంబంధిత శాఖల అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినట్లు సమాచారం. తప్పును ఒకరిపై మరొకరు తోసుకుంటూ బాధ్యత లేదని తప్పించుకునేలా వాదనలు వినిపిస్తున్నట్లు కమిటీ గుర్తించింది. ప్రధానంగా మొదటి నుంచి ఇప్పటి వరకూ చేసిన ఏ పనికీ సరైన అనుమతులు లేవని విచారణలో వెల్లడైంది. తాత్కాలిక గోడ నిర్మాణం ఎందుకు చేపట్టారు? ఎవరు అనుమతి ఇచ్చారు? ఎవరు పర్యవేక్షించారు? అనే విషయాలకు స్పష్టమైన సమాధానం అధికారులు విచారణ అధికారుల ముందు చెప్పలేకపోయారు. అంతే కాకుండా మూడు అంతస్తులు నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ విషయంలోనూ ఎవరి అనుమతులు లేకుండానే ప్రాథమిక పనులు చేయడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా కనబడుతోంది. ఇంకో విషయం ఏమిటంటే అక్కడ తాత్కాలిక గోడ నిర్మాణాన్ని పర్యవేక్షించిన ఇంజినీరింగ్ అధికారి ఎవరూ లేకపోవడం, ఆమోదం కూడా లేకపోవడంతో పునాదులు లేకుండానే కాంట్రాక్టర్ గోడ నిర్మించుకుంటూ వెళ్లారు. ఎటువంటి జాగ్రత్తలు తీసుకోలేదు. వివిధ శాఖల అధికారులు దాటవేత ధోరణిలో చెప్పిన సమాధానాలు అన్నీ విచారణ కమిటీ నమోదు చేసింది. కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందిన తర్వాత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఏఐ మర్యాద.. చాలా కాస్ట్లీ గురూ

**చాట్ జీపీటీలో 'ధన్యవాదాలు', 'దయచేసి' ఖరీదే**
**వీటికి భారీగా అదనపు విద్యుత్**
**సమాధానం కోసం గూగుల్ కంటే 10 రెట్లు ఎక్కువ శక్తి**
**విద్యుత్ బిల్లు పది లక్షల డాలర్లు ఎక్కువ**
**జపాన్‌కి సరిపడా విద్యుత్ వినియోగం**
**2,500 స్విమ్మింగ్ పూల్‌లకు సరిపోయే నీరు**
**భారీగా కర్బన ఉద్గారాలు**
**ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మాన్, ఇతర పరిశోధనల్లో వెలుగులోకి**



కృత్రిమ మేధ (ఏఐ).. సాంకేతిక ప్రపంచాన్ని శాసిస్తున్న ఓ సరికొత్త ఆవిష్కరణ. గూగుల్ సెర్చ్ ఇంజన్ మాత్రమే తెలిసిన మనకు అంతకు మించి సమాచారాన్ని క్రోడీకరించి ఇచ్చే అనువైన సాధనం. అందుకే, ఏఐని రోజువారీ వ్యాపకాల్లో అత్యధికంగా వినియోగిస్తున్న వారి సంఖ్య కూడా రోజు రోజుకీ పెరుగుతూనే ఉంది.

గిబ్లి-శైలి, పోర్ట్రెయిట్ సెల్ఫీలు, గ్రూప్ చిత్రాల రూపకల్పనలో ఏఐని ఎక్కువగా వాడుతున్నారు. ఈ నేపథ్యంలో చాట్ జీపీటీకి సంబంధించి ఎవరూ ఊహించలేని, ఓ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మాన్ . కేవలం రెండు పదాల వినియోగం వల్ల ఏఐ ఖర్చు విపరీతంగా పెరుగుతోందట. ఇప్పుడు ఈ విషయం ప్రపంచ వ్యాప్తంగా ఏఐని వినియోగించేవారిని నివ్వెరపోయేలా చేసింది.

### కృత్రిమ మేధకు కృతజ్ఞతల భారం

ధన్యవాదాలు, దయచేసి అనే పదాలను.. గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు(జీపీయూ)గా పిలిచే ప్రత్యేక చిప్‌లతో నిండిన సర్వర్లను ఉపయోగించి ఏఐ ఉత్పత్తి చేస్తుంది. ప్రజలు చాట్‌జీపీటీకి 'దయచేసి, ధన్యవాదాలు' అని చెప్పడం వల్లే కంపెనీ విద్యుత్ ఖర్చుల కోసం పది మిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తోందని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీ (ఓపెన్ ఏఐ) సీఈఓ సామ్ ఆల్ట్‌మాన్ వెల్లడించారు. ఏఐ ద్వారా ఒక ప్రశ్నకు సమాధానం వెదకడానికి గూగుల్ కంటే 10 రెట్లు ఎక్కువ శక్తి అవసరం అవుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే.. వినియోగదారులతో ఏఐ మర్యాదగా ఉండటానికి రోజుకి 10 మిలియన్ల డాలర్లు ఖర్చవుతుందని ఆయన వివరించారు.

### ఒక దేశానికి సరిపోయే విద్యుత్


కృత్రిమ మేధ, చాట్ జీపీటీ వంటి వ్యవస్థలకు ఎక్కువ విద్యుత్ శక్తిని వినియోగించే భారీ డేటా కేంద్రాలు (సర్వర్లు) అవసరం. వాషింగ్టన్ పోస్ట్ పరిశోధన ప్రకారం ఏఐ ద్వారా 100 పదాల ఇ-మెయిల్‌ను తయారు చేయడానికి వాడే విద్యుత్... గంటకు 14 ఎల్‌ఈడీ లైట్లు వెలగడానికి వాడేంత విద్యుత్ వినియోగంతో సమానం. అలాంటిది ప్రతిరోజూ ఏఐని మనం లక్షలాది ప్రశ్నలు అడుగుతుంటాం. వాటన్నిటికీ ఏఐకి ఎంత విద్యుత్ అవసరం అవుతుందో ఊహించడమే కష్టం. ప్రస్తుతం ఉన్న డేటా సెంటర్ల విద్యుత్ వినియోగం వాటా ఇప్పటికే ప్రపంచంలోని మొత్తం విద్యుత్ వినియోగంలో 2 శాతంగా ఉంది. ఏఐ మన నిత్య జీవితంలో మరింతగా కలిసిపోయినందున ఇది ఇంకా భారీగా పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆర్థిక సలహాల సైట్ బెస్ట్ బ్రోకర్స్ పరిశోధకులు చాట్‌జీపీటీకి ఏటా సగటున 1.059 బిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరమని కనుగొన్నారు. అంటే విద్యుత్ ఖర్చుల్లో ఏఐ చాట్‌బాట్ కోసం మాత్రమే ఏటా దాదాపు 139.7 మిలియన్ డాలర్లు ఖర్చవుతుంది. ఇది 2026 నాటికి రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. అంటే జపాన్ వంటి దేశం మొత్తం ఇంధన అవసరాలకు సరిపోయేంత విద్యుత్‌ను ఒక్క ఏఐ వాడేస్తోంది.

### కర్బన ఉద్గారాలు.. ఖర్చైపోతున్న నీరు

రివర్‌సైడ్‌లోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం పరిశోధన ప్రకారం.. ఏఐకి శక్తినిచ్చే సర్వర్‌లను చల్లబరచడానికి అధిక మొత్తంలో నీరు అవసరం. వంద పదాల ఇ-మెయిల్‌కు చాట్‌జీపీటీకి 1,408 మిల్లీలీటర్ల వరకూ నీరు వినియోగం అవుతుంది. మసాచుసెట్స్ విశ్వవిద్యాలయం పరిశోధన ప్రకారం ఒక పెద్ద ఏఐ మోడల్‌ను తయారు చేయడం వల్ల విడుదలయ్యే కార్బన్... ఐదు కార్లు వాటి మొత్తం జీవితకాలంలో విడుదల చేసే కార్బన్ కంటే ఎక్కువ. గూగుల్ కూడా 2019 నుంచి ఉద్గారాలలో 48 శాతం పెరిగినట్లు వెల్లడించింది. ఇదంతా ఎక్కువగా ఏఐ వల్ల జరిగింది. కాబట్టి, ఏఐ అసిస్టెంట్‌కు కృతజ్ఞతలు చెప్పడం మనకు చాలా సాధారణంగా అనిపిస్తున్నప్పటికీ, ప్రతి అదనపు పదం సిస్టమ్ పనిభారాన్ని, పర్యావరణానికి ముప్పుని, సంస్థలకు ఖర్చుని పెంచుతుందని గుర్తించాలనే సలహా ఇప్పుడు టెక్ నిపుణుల నుంచి ఎక్కువగా వినిపిస్తోంది. ఏఐ మర్యాద నేర్పుతోందా?..: 'ఫ్యూచర్' అనే అమెరికాకు చెందిన ఓ పత్రిక తాజా అధ్యయనం ప్రకారం అమెరికాలో ఏఐని ఉపయోగించే 67శాతం వ్యక్తులు చాట్‌బాట్‌తో మర్యాదగా ప్రవర్తిస్తున్నారు. వారిలోని 18 శాతం మంది 'దయచేసి, ధన్యవాదాలు' అని చెబుతున్నారు. మిగిలిన 82శాతం మంది అది ఏఐ అయితే ఏంటీ, సాటి మనిషి అయితే ఏంటి.. ఎవరితోనైనా మర్యాదగా ప్రవర్తించడం మంచిదని తాము ఆ విధంగా ఉన్నామని చెప్పారు. కాగా ఏఐతో మర్యాదగా ఉండటం వల్ల ప్రయోజనాలున్నాయని మైక్రోసాఫ్ట్ డిజైన్ డైరెక్టర్ కుర్టిస్ బీవర్స్ మైక్రోసాఫ్ట్ బ్లాగ్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. మీరు ఏఐతో మర్యాదగా ప్రవర్తిస్తే, అది అదే విధంగా స్పందించే అవకాశం ఉందనేది ఆయన మాటల సారాంశం.

# అరకు అందాలకు గ్రహణం

**బిల్లులు అందక నిలిచిపోయిన పర్యాటక ప్రాంతాల రహదారుల నిర్మాణం**
**సన్‌రైజ్ వ్యూపాయింట్ రోడ్డుతోపాటు మురుగు కాలువలు, రిటైనింగ్ వాల్స్‌కు గ్రహణం**
**600 మీటర్లకు అటవీ అనుమతి లేక ఆగిన రహదారి నిర్మాణ పనులు**
**వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో టూరిస్టు ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీట**
**మాడగడ, రణజిల్లెడ రహదారులనిర్మాణానికి రూ. 16 కోట్లు మంజూరు**
**కూటమి ప్రభుత్వంలో నిలిపి వేసిన పనులు**



అల్లూరి జిల్లాకు ప్రాణప్రదమైనది పర్యాటక రంగం. సుందర ప్రకృతి దృశ్యాలతో దేశ విదేశీ టూరిస్టులను ఆకట్టుకునే ప్రదేశాలు మన్యంలో ఉన్నాయి. పర్యాటక ప్రాంతాలను, అక్కడికి వెళ్లే రహదారులను అభివృద్ధి చేస్తేనే కదా.. అవి పర్యాటకులను ఆకట్టుకుంటాయి. ఆ అంశాన్ని నిర్లక్ష్యం చేస్తే.. నిధులు విడుదలైనా పనులు మధ్యలో నిలిపివేస్తే .. ఇక ప్రగతి ఎలా సాధ్యం? అరకులోయ టౌన్: అందాల అరకులోయ ఎన్నో ప్రకృతి దృశ్యాలకు ఆలవాలం. మాడగడ సన్‌రైజ్ వ్యూపాయింట్, రణజిల్లెడ వాటర్ ఫాల్స్ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఈ ప్రాంతాలకు వెళ్లే రహదారుల నిర్మాణానికి, మిగతా అభివృద్ధి పనులకు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.16 కోట్లు మంజూరు చేసింది. పనులు కొంత వరకు పూర్తయ్యాయి. ప్రస్తుత కూటమి సర్కారు వాటిని నిర్లక్ష్యం చేయడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. మాడగడ సన్‌రైజ్ వ్యూపాయింట్‌కు వెళ్లే 3.75 కిలోమీటర్ల రహదారి, మురుగు కాలువలు, రిటైనింగ్ వాల్స్ నిర్మాణానికి మంజూరైన రూ.11 కోట్లతో పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ శరవేగంగా పనులు చేసుకొచ్చారు. అయితే చేసిన పనులకు సంబంధించి రూ.1.8 కోట్ల బిల్లును కూటమి ప్రభుత్వం చెల్లించకపోవడంతో ప్రస్తుతం పనులు నిలిపివేశారు.

### అటవీ అనుమతులు లేక 600 మీటర్ల రహదారి నిలిపివేత

విశాఖ-అరకు రూట్‌లో బోసుబెడ గ్రామం నుంచి మాడగడ సన్‌రైజ్ వ్యూపాయింట్ వరకు రహదారి నిర్మాణం తలపెట్టారు. సన్‌రైజ్ వ్యూపాయింట్ వద్ద వేస్తున్న రహదారిలో 600 మీటర్ల మేర ఫారెస్టు పరిధిలో ఉందని అటవీ శాఖ అభ్యంతరం తెలిపింది. దీంతో రహదారి నిర్మాణానికి ఆటంకం ఏర్పడింది. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే అరకులోయ మండలంలోని మాడగడ, బస్కీ పంచాయతీలతోపాటు, హుకుంపేట మండలం భూర్జ, అనంతగిరి మండలం పైనంపాడు ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుంది. మిషన్ కనెక్ట్‌లో భాగంగా పాడేరుకు చాలా సులువుగా అతి తక్కువ సమయంలో చేరుకోవచ్చు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే దేశ విదేశాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి ఈ ప్రాంత అందాలు తిలకించేందుకు వచ్చే పర్యాటకుల కష్టాలు తీరుతాయి. కూటమి ప్రభుత్వం స్పందించి సకాలంలో బిల్లులు చెల్లించి రహదారి నిర్మాణం పూర్తి చేయాలని గిరిజనులతోపాటు పర్యాటకులు కోరుతున్నారు. అరకులోయ మండలం పద్మాపురం పంచాయతీ రణజిల్లెడ వాటర్ ఫాల్స్ రహదారి పనులుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేసింది. అప్పట్లోనే రూ.1.8 కోట్ల బిల్లులు చెల్లించారు. ఆ తరువాత చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించాల్సి ఉంది. ప్రస్తుతం 10 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం మిగిలిపోయింది.

### బస్కీ రోడ్డు పనులు పూర్తి చేయరూ..

అరకులోయ మండలం మాడగడ పంచాయతీ నందివలస జంక్షన్ నుంచి బస్కీ గ్రామం వరకు 11 కిలోమీటర్ల రహదారి మరమ్మతు, సీసీ రోడ్లు నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.3 కోట్లు నిధులు మంజూరు చేసింది. రహదారి మెటల్ పరిచి విడిచిపెట్టారు. దీంతో వాహన చోదకులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. చేసిన పనులకు కేవలం రూ.60 లక్షలు మాత్రమే బిల్లులు చెల్లించారు. మిగతా బిల్లు చెల్లించాల్సి ఉంది. రహదారి త్వరితగతిన పూర్తి చేయాలని గిరిజనులు కోరుతున్నారు. ప్రముఖ సందర్శిత ప్రాంతాల అభివృద్ధికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పెద్ద పీట వేశారు. మాడగడ సన్‌రైజ్ వ్యూ పాయింట్‌కు, రణజిల్లెడ వాటర్ ఫాల్స్ వరకు రహదారి నిర్మాణానికి రూ.16 కోట్లు నిధులు మంజూరు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం పనులు పూర్తి చేసేందుకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు.


### రోడ్డుపై మెటల్‌తో.. ప్రమాదం

నందివలస-బస్కీ రహదారి నిుర్మాుణ పనులు చేపట్టి అర్థంతరంగా నిలిపివేశారు. రోడ్డుపై మెటుల్ వేసి విడిచిపెట్టడంతో వాహన చోదుకుులు ప్రమాదాల బారినపడుతున్నాురు. నందివలస జంక్షన్ నుంచి బస్కీ పంచాయతీ కేంద్రం వరకు రహుదారి మరమ్మతు పనులు, ఇతర పనులు చేపట్టిన కాంట్రాక్టర్ త్వరితగతిన పనుులు పూర్తిచేయాలి. ఇందుకు అధికారులు, ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

### బిల్లులు చెల్లిస్తే పనులు ప్రారంభిస్తాం

మాడగడ సన్‌రైజ్ వ్యూపాయింట్ రహదారి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్‌కు రూ.1.80 కోట్ల బిల్లులు బకాయి ఉంది. దీంతో పనులు నిలిపివేశారు. సన్‌రైజ్ వ్యూపాయింట్ వద్ద సుమారు 600 మీటర్ల మేర అనుమతులు లేక అటవీ అధికారులు పనులు నిలిపి వేశారు. ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తే పనులు మళ్లీ ప్రారంభిస్తాం.

# అప్పన్న సన్నిధిలో అపచారం!



శ్రీమహావిష్ణువు వరాహ లక్ష్మీ నృసింహస్వామి రూపంలో వెలిశాడని లక్షలాదిమంది భక్తులు విశ్వ సించే సింహాచల క్షేత్రం గురించి తెలియని వారెవరూ లేరు. ఏటా గంధం అమావాస్య తర్వాత వచ్చే అక్షయ తృతీయనాడు ఎంతో వేడుకగా జరిగే చందనోత్సవం సందర్భంగా భక్తజనం పోటెత్తుతారు. భక్తుల విశ్వాసాలతో అంతగా ముడిపడి వుండే ఈ చందనోత్సవ సమయంలో చిన్న దుర్ఘటనైనా చోటుచేసుకున్న ఉదంతం ఆలయ చరిత్రలో లేదు. అలాంటిచోట కళు మూసుకుపోయిన పాలకుల సాక్షిగా అపచారం జరిగిపోయింది. కొత్తగా నిర్మించిన గోడ కూలి బుధవారం వేకువజామున ఏడు గురు భక్తులు మరణించటం అందరినీ కలచివేసింది. అసలు చందనోత్సవంనాడు అడుగడుగునా చోటుచేసుకున్న అరాచకం గమనిస్తేనే ఈ ప్రభుత్వానికి పవిత్రోత్సవాలపై భక్తిశ్రద్ధల మాటఅటుంచి ఏదైనా అనుకోనిది సంభవిస్తుందేమోనన్న భయం కూడా లేదని అందరికీ అర్థమైంది. వీఐపీ టిక్కెట్లు, పాస్‌లు పంచుకోవటానికి పెట్టిన శ్రద్ధలో వెయ్యోవంతైనా భక్తులకు సౌకర్యాల కల్పనలో, వారి భద్రతకు చర్యలు తీసుకోవటంలో లేవు. ప్రమాదాలు చెప్పి రావు. అందుకేముందస్తు ఏర్పాట్లు చేసుకుంటారు. అంబులెన్స్‌లు, పారా మెడికల్ సిబ్బంది, ఎన్‌డీఆర్‌ఎఫ్‌బృందాలు అందుబాటులో ఉంచుతారు. కానీ విషాదం సంభవించిన క్షణాల్లో బాధితులది అరణ్య రోదనే అయింది. ప్రమాదంలో చిక్కుకున్నవారూ, ఇతరులూ ఆర్తనాదాలు చేస్తుండగా అరగంటకు అధికారులు వచ్చారు. ప్రయోజనం ఏముంది? 3.05 గంటలకు ప్రమాదం జరిగితే ఆ తర్వా తెప్పుడో ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది అడుగుపెట్టారు. ముందస్తు ఏర్పాట్లుంటే ఆ ఏడుగురూ... లేదా కనీసం వారిలో కొందరైనా ప్రాణాలతో బయటపడేవారు. వెనక్కి తిరిగిచూస్తే ఈ తరహా విషాద ఉదంతాలు ఆయన అధికారం వెలగబెట్టే సమయంలో ఎన్నో జరిగాయని తెలుస్తుంది. 2015లో రాజమహేంద్రవరంలో గోదావరి పుష్కరాల ప్రారంభంనాడే తీవ్ర తొక్కిసలాట జరిగి 29 మంది భక్తులు ప్రాణాలు కోల్పోవటం ఎవరూ మరిచిపోలేరు. చిన్నపిల్లలూ, వృద్ధులూ తెల్లారుజామున 4 గంటలనుంచి స్నానాల కోసం నిరీక్షిస్తుండగా చంద్ర బాబు సకుటుంబ సమేతంగా ఉదయం 8.30కు స్నానాదికాలు ముగించుకుని నిష్క్రమించేవరకూ ఎవరినీ అనుమతించలేదు. తర్వాత హఠాత్తుగా స్నానఘట్టానికున్న ఏకైక ప్రవేశ ద్వారాన్ని తెరి చారు. తీవ్ర తొక్కిసలాట చోటుచేసుకొని భక్తులు కన్నుమూశారు. కృష్ణా పుష్కరాల్లో సుందరీకరణ పేరిట వందల ఆలయాలను కూల్చి, వాటిల్లోని విగ్రహాలను చెత్తబండ్లలో తరలించటం కూడా బాబు హయాంలోని ముచ్చటే. మళ్లీ ఈ పదకొండు నెలల కాలంలో వరస విషాద ఉదంతాలు చోటుచేసుకున్నాయి. బాధ్యతాయుత స్థానంలో వున్నానన్న ఇంగితం కూడా లోపించి తిరుమల వేంకటేశుని లడ్డూ కల్తీ జరిగిందంటూ ఆయనే తప్పుడు ప్రచారాన్ని లంకించుకున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన ముందస్తు ఏర్పాట్ల వైఫల్యం కారణంగా తొక్కిసలాట జరిగి తిరుమల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఆరుగురు భక్తులు మరణించారు. ఇక టీటీడీ గోశాలలో గోవుల మృతిఉదంతం సాధారణ భక్తుల ఊహకందనిది. అసలు అలాంటిదేమీ లేదని బాబు బుకాయించగా టీటీడీ చైర్మన్, ఈవోలు మృతిచెందిన గోవుల సంఖ్య గురించి తోచిన అంకెలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశారు. దశాబ్దాలుగా హైందవ ధర్మానికీ, దాతృత్వానికీ ప్రతీకగా వున్న కాశీ నాయన ఆశ్రమాన్ని ఈ ప్రభుత్వమే స్వహస్తాలతో నేలమట్టం చేసింది. పురాతనమైన ఆలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీకూర్మం క్షేత్రంలో ఇటీవల తాబేళ్లు చనిపోవటం అందరినీ ఆశ్చర్యంలో ముంచింది. ఏమైంది ఈ సర్కారుకు? పగలూ, ప్రతీకారాలూ తీర్చుకోవటానికి పదకొండు నెలల సమయం చాల్లేదా? పాలనపై దృష్టి పెట్టేదెప్పుడు? అసలు చందనోత్సవం వంటి ముఖ్య ఘట్టం కోసం ప్రభుత్వపరంగా చేసిందేమిటి? ఇందుకోసం నియమించిన కమిటీలో మంత్రులకు లోటులేదు. అయిదుగురున్నారు. హైలెవెల్ కమిటీ అన్నారు. అందులో ఒక్కరంటే ఒక్కరికి కొత్తగా కట్టిన గోడ ఎలా వుంటుందో తెలియదు. ఎలాంటిచోట నిర్మించారో, దేంతో నిర్మించారో, నిర్మించి ఎన్నాళ్ల యిందో అంతకన్నా తెలియదు. చందనోత్సవంనాడు వాన పడటం అక్కడ రివాజని కూడా తెలిసి వుండదు. కొండధారలు, ఆకాశగంగ, మాడవీధుల్లో పడిన వర్షమంతా ఇప్పుడు ప్రమాదం చోటు చేసుకున్న ప్రాంతంలోని మెట్లపై నుంచి కిందకు పోతుందని తెలిసే గతంలోనే రిటైనింగ్ వాల్ నిర్మించారు. కానీ పునర్నిర్మాణం పేరిట పాత గోడను తొలగించి అత్యంత నాసిరకంగా నిర్మించిన పర్యవసానంగా ఘోరం జరిగిపోయింది. ఒకరిద్దరు పెద్దలతోపాటు బంగారు భవిష్యత్తుగల యువభక్తులు కూడా తప్పించుకునే మార్గం దొరక్క సజీవసమాధి అయ్యారు. కూలిన గోడ వెనకున్న గూడుపుఠాణీ కథే వేరు. సొంత మీడియా సైతం దాచలేని కంతలు అందులో ఎన్నెన్నో! మంత్రులు దీనికి బాధ్యత వహించాలి. కానీ, వర్షం మీదా, చిన్న ఉద్యోగుల మీదా దీనిని నెట్టివేసే ప్రయత్నం జరుగుతోంది. తీరి కూర్చుని ఇలాంటి వరస విషాద ఉదంతాలకు కారణమవుతున్న సర్కారుకు ఒక్కరోజైనా అధికారంలో కొనసాగే నైతికార్హత వుందా? లక్షలాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతిని, మృతుల కుటుంబాల్లో విషాదం నెలకొని రెండ్రోజులైనా గడవకముందే ఆర్భాటంగా అమరావతి పునఃశంకుస్థాపన కార్యక్రమం జరిపారు. కానీ మరణించిన భక్తులస్మృతిలో ఒక్క నిమిషం మౌనం పాటించాలన్న స్పృహ, కనీసం నివాళులర్పించాలన్న ఇంగితం ఒక్కరికీ లేకపోయింది. ఇదే అసలైన విషాదం.

# అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు..



**హైదరాబాద్, :**ఖమ్మం నగరంలోని 49 వ డివిజన్ మామిల్లగూడెం లో రోడ్లు, డ్రైనేజ్ లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమీషనర్ అభివృద్ధి కార్యక్రమాలు ఇచ్చినప్పటికీ పాత పద్ధతిలో కాకుండా భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టండి అని కోరారు. నిర్మాణం చేసేప్పుడు కార్పొరేటర్లు, డివిజన్ పెద్దలు వాటి నిర్మాణంలో నాణ్యత లేకపోతే కమీషనర్ కు సమాచారం ఇవ్వండని సూచించారు. నిర్మాణం సరిగ్గా జరగకపోతే పందులు, ఈగలు, దోమలు వ్యాపించి రోగాలు దరి చేరతాయని అన్నారు. ఖాళీ స్థలాలు ఎవరైనా శుభ్రం చేయించుకోవాలి, లేనిచో నగర పాలక సంస్థ నుంచి నోటీసులు జారీ చేయండని ఆదేశించారు. రెండు మూడు నోటీసులకు స్పందించకపోతే ఆ స్థలం నగర పాలక సంస్థ పరిధిలోకి వెళ్తుంది ఆ తర్వాత మీరు ఏమి చేయలేరన్నారు. కమీషనర్ ఎక్కడ రాజీ పడకుండా ఖమ్మం నగరం ఆనందమైన నగరంగా తీర్చిదిద్దాలి అని ఆదేశించారు. రోడ్లపై గుడులు, మసీదులు, చర్చ్ లు నిర్మిస్తే వాటి పై మొదటిలోనే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన రహదారులు నేను చేయగలుగుతా కానీ, డివిజన్ లలో మీరే చూసుకోవాలి.. అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు, మీరు నాకు ఓటు వేయకపోయినా ఫర్వాలేదు.. నచ్చితే ఓటు వేసి గెలిపించండి, లేదా ఓడించండి. మీ మనసు గెలుచుకుంటే మమ్మల్ని గెలవకుండా ఎవరు ఆపలేరని అన్నారు. నేను గెలిచిన నాటి నుంచి ఎవరి గురించి కూడా నేను పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయలేదు, చేయను కూడ.. ఆర్డీఓ, కమీషనర్ లు మాస్టర్ ప్లాన్ ప్రకారం పని చేసుకుంటూ వెళ్ళండి.. రోడ్లను ఆక్రమించి ఉండేవారిని ఇబ్బంది పెట్టొద్దు, వారికి ఊరి బయట ఇళ్ల స్థలాలు ఇవ్వండి, వారికి ఇల్లు ఇవ్వండి.. రైల్వే స్టేషన్ రోడ్, పొట్టి శ్రీరాములు రోడ్డు చాలా ఇరుకుగా ఉంది వాటిని వెడల్పు చేయాలి.. ఓట్లు వేపించుకునే వారు కానీ, ఓట్లు వేయాలి అనుకునేవారు కానీ సక్రమంగా పని చేస్తే మీకే ఓటు వేస్తారు ప్రజలు అని మంత్రి తుమ్మల వెల్లడించారు.

# అమెరికా సీఐఏలో భారీగా ఉద్యోగాల కోత




హైదరాబాద్ : అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్న ట్రంప్ యంత్రాంగం భారీ ఎత్తున ఉద్యోగాల్లో కోత విధిస్తున్న విషయం తెలిసిందే. ఈ ఉద్యోగాల తొలగింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఇందులోభాగంగా యూఎస్ ప్రభుత్వం తాజాగా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలో సంస్కరణలకు సిద్ధమైంది. ఏజెన్సీలోని 1200 మంది ఉద్యోగులను తొలగించడానికి కసరత్తు జరుగుతున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఇదే పంథాలో మరికొన్ని ఏజెన్సీలలోనూ వేలాది ఉద్యోగుల తొలగింపులు ఉంటాయని వెల్లడించాయి. అయితే ఈ నివేదికలపై సీఐఏ ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో స్పందించాల్సి ఉంది. సీఐఏలోని ప్రణాళికాబద్ధమైన కోతల గురించి అమెరికా ప్రభుత్వం చట్టసభ సభ్యులకు తెలియజేసినట్లు సమాచారం. ఏజెన్సీలో ఇకపై నియామకాల తగ్గింపునకు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఏజెన్సీలో కొత్త శక్తిని నింపడానికి.. మరింత మెరుగ్గా మార్చడానికి చేపట్టిన సమగ్ర వ్యూహంలో భాగంగా కొన్ని మార్పులు చేస్తున్నట్లు సీఐఏ ప్రతినిధి రాట్క్లిఫ్ తెలిపారు. తన నేతృత్వంలో సీఐఏ వ్యక్తిగత పక్షపాతాలు లేకుండా.. నిష్పాక్షికంగా పని చేస్తోందన్నారు. ఎంత కష్టమైనప్పటికీ తాము ప్రపంచంలో ఎవరూ వెళ్లలేని ప్రదేశాలకు వెళ్లి.. ప్రతి మూలలోని నిఘా సమాచారాన్ని సేకరిస్తామన్నారు.

# రేషన్ కార్డు లబ్దిదారులకు బిగ్ అప్డేట్



**– ప్రభుత్వ తాజా నిర్ణయం..!!**

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త రేషన్ కార్డుల జారీ పైన స్పష్టత ఇచ్చింది. ఎంతో కాలంగా కార్డుల్లో పేర్లు మార్పు.. కొత్తగా చేర్పుల పైన లబ్ది దారులు వేచి చూస్తున్నారు. ఈ అంశం పైన పౌర సరఫరాల శాఖ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. ఇప్పటికే దరఖాస్తు చేసు కున్న వారికి కొత్త కార్డుల జారీ పైన స్పష్టత ఇచ్చింది. అదే విధంగా కొత్తగా రేషన్ లబ్ది దారులకు సన్న బియ్యం పంపిణీ మొదలైంది. ఇదే సమయంలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల పైన తాజాగా స్పష్టత ఇచ్చింది. కొత్తగా 11 లక్షల మంది రేషన్ లబ్దిదారులుగా అర్హత పొందారు. వీరి చేరికతో రాష్ట్రంలో రేషన్ లబ్దిదారుల సంఖ్య 2.93 కోట్లకు చేరింది. పరిశీలన చేసి అర్హులైన వారికి కొత్త కార్డులు జారీ చేసింది. తాజా గణాంకాల ప్రకారం 31,084 కుటుంబాలకు కొత్తగా రేషన్ కార్డులు మంజూరయ్యాయి. వీటి ద్వారా 93,584 మంది సభ్యులు లబ్ధిదారులుగా గుర్తింపు పొందారు. పాత కార్డుల్లో అదనంగా 10,12,199 మంది పేర్లు చేరాయి. ఈ మేరకు అధికారుల ద్వారా కార్డుల జారీ, సభ్యుల చేర్పు ప్రక్రియ పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో రేషన్ బియ్యం కోటా కూడా తగినట్లుగానే పెరిగింది. జనవరిలో 1.79 లక్షల టన్నులు గా ఉన్న బియ్యం కోటా, మే నెల నాటికి 1.86 లక్షల టన్నులకు చేరింది. కొత్త లబ్ధిదారుల అవస రాల కోసం అదనంగా 4,431 టన్నుల బియ్యాన్ని అధికారులు సరఫరా చేస్తున్నారు. ఇక, ఇదే సమయంలో పాత కార్డుల్లో కొత్తగా చేర్పులు.. తొలిగింపుల పైన ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. లబ్ది దారుల నుంచి దరఖాస్తుల మేరకు జనవరి నుంచి మే మధ్యలో ప్రభుత్వం 19 లక్షలకు పైగా లబ్ధిదారులను కొత్తగా గుర్తించింది. అయితే సాంకేతిక కారణాల వల్ల 7 లక్షలకు పైగా పేర్లు తొలగించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రుల కార్డుల్లో ఉన్నవాళ్లు వివాహం తర్వాత వేరుగా ఉండటంతో కార్డుల్లో మార్పులు జరిగాయి. చివరికి నికరంగా 12 లక్షల మందికి కొత్తగా రేషన్ అందనుంది. ఇక..ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో ఇంకా మూడు లక్షల దాకా పెండింగ్‌లో ఉన్నాయి. అధికారులు వాటిని దశలవారీగా పరిశీలించి కొత్తగా చేర్పుల ప్రక్రియ కొనసాగుతోంది.

# తిరుమలలో భక్తుల రద్దీ..
# శ్రీవారి మెట్టు మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్



**అమరావతి,:** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం భక్తులు భారీగా తరలి వస్తున్నారు తిరుమల కొండకు. వీకెండ్ కావడంతో శ్రీనివాసుడి దర్శనం కోసం భక్తులు తరలి రావడంతో ఐదు కంపార్టుమెంట్లు నిండిపోయాయి. ఇక, టోకేన్ లేని భక్తులకు సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతుంది. అయితే, నిన్న శ్రీవారిని 74, 344 మంది భక్తులు దర్శించుకోగా.. 32, 169 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. స్వామి హుండీ ఆదాయం 2.5 కోట్ల రూపాయలు వచ్చింది. మరోవైపు, ఆటోవాలాలు, జీపులు, సెక్యూరిటీలకు శ్రీవారి మెట్టు టైమ్ స్లాట్ టోకెన్లు కౌంటర్ వరంగా మారింది. టైమ్ స్లాట్ టిక్కెట్లు తీయిస్తామంటూ భక్తులను శ్రీవారి మెట్టుకు తరలిస్తున్నారు. దీంతో ఆటోలు, జీపులతో శ్రీవారి మెట్టు మార్గం కిక్కిరిసిపోవడంతో వారిమెట్టు మార్గంలో మళ్లీ ట్రాఫిక్ జామ్ అయింది. ఆటోలతో శ్రీనివాస మంగాపురం గ్రామం నిండిపోయింది. ఉదయం 6 గంటలకు గేట్లు తెరుస్తారనగా అర్ధరాత్రి 12 గంటల నుంచి ఆటోలు బారులు తీరుతున్నారు. తిరుమలకు చేరుకోకుండానే భక్తులను ఆటో, జీపు, టీటీడీ సెక్యూరిటీ సిబ్బంది నిలువు దోపిడి చేస్తున్నారు.

# ముందు నుయ్యి.. వెనుక గొయ్యి..




## రైతు గోస...

ముందు నుయ్యి.. వెనుక గొయ్యి.. ఈ సామెత ఇప్పుడు తెలంగాణ రైతుకు సరిగ్గా సరిపోతుంది. నీళ్లు లేని బావికి గిలకలెక్కువ అనే చందాన ప్రభుత్వం వ్యవహరిస్తుండటంతో ధాన్యం పండించిన రైతులు ఇప్పుడు దైన్య స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రస్తుత యాసంగిలో వరి కోతలు దాదాపు పూర్తయ్యాయి. 57 లక్షల ఎకరాల్లో వరి పంట వేయగా 127 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తవుతుందని సర్కారు అంచనా వేసింది. ఇందులో అరవై లక్షల టన్నులు మార్కెట్‌కు వస్తుందంటూ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. మొత్తం 8,600 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, కేంద్రం ప్రకటించిన మద్దతు ధర రూ.2,300కి కొనుగోలు చేస్తామంటూ ప్రభుత్వం హామీనిచ్చింది. ఇప్పటికే పదిశాతం పంట దిగుబడి మార్కెట్‌కు వచ్చింది. అయితే అకాల వర్షాల వల్ల ఆయా మార్కెట్లలోని ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాల వల్ల దాదాపు రెండు లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఈ క్రమంలో ఎకరాకు రూ.పది వేల చొప్పున సర్కారు ప్రకటించింది. వరి, జొన్న, మొక్కజొన్న, కూరగాయలు, మామిడి తోటలు కూడా ఈ వర్షాల వల్ల దెబ్బతిన్నాయి. ఇప్పుడు వాతావరణం మారటంతో మళ్లీ వానలు పడే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం వల్ల వర్షాలు ఎప్పుడు పడతాయో తెలియక అన్నదాతలు అయోమయంలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాల్సిన సర్కారు మీనమేషాలు లెక్కిస్తోంది. యాసంగిలో పంటలు చేతికొచ్చిన వెంటనే నిర్ణీత సమయంలో ప్రభుత్వం కొనుగోలు చేస్తే ఎంతో మంది రైతులు ఒడ్డున పడేవారు. కానీ పౌరసరఫరాలశాఖ ఆ పని చేయకపోవటం విస్మయం కలిగించే అంశం. ఐకేపీ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిన ఆ శాఖ చాలా ఆలస్యంగా నిద్రలేచింది. కల్లాల దశలోనే ఆయా కేంద్రాలను ఏర్పాటు చేసి, విస్తృత ప్రచారం కల్పించాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా నెల రోజులపాటు తాత్సారం చేసింది. దీంతో ప్రయివేటు మిల్లర్లు, దళారులు రంగంలోకి దిగారు. దీంతో రైతులకు క్వింటాల్ మీద రూ.500 నుంచి రూ.600 వరకు నష్టం వాటిల్లింది. వాస్తవానికి ఐకేపీ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తే క్వింటాల్‌కు రూ.2,025 (మొదటి రకానికి) చెల్లించాలి. అదే రెండో రకానికైతే రూ.1,950 పలుకుతోంది. కానీ ప్రభుత్వ సహకారం లేకపోవటం, అకాల వర్షాల భయంతో రైతులు వచ్చినకాడికి చాల్లే అనుకుని మిల్లర్లకు అమ్ముకోవాల్సిన దుస్థితి. ఫలితంగా అతి తక్కువ ధరకు వారు వడ్లను అమ్ముకున్నారు. వాస్తవానికి అన్నదాతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై గంపెడాశలు పెట్టుకున్నారు. కానీ అందుకు విరుద్ధంగా ప్రస్తుత పరిస్థితి కొనసాగుతోంది. రైతుబంధు (రైతు భరోసా) సకాలంలో ఇవ్వకపోవటం, రుణమాఫీ సరిగ్గా కాకపోవటం, వరికి బోనస్ వెంటనే చెల్లించకపోవటంతో రైతులు సర్కారుపై గుర్రుగా ఉన్నారు. పై పథకాలన్నీ రాష్ట్రం లోని అన్నదాతలందరికీ ఒకే విడతలో, ఒకేసారిగాక దఫదఫాలుగా అమలవుతూ వస్తున్నాయి. దీంతో వారికి ప్రభు త్వం అందిస్తున్న సాయం అనుకున్నంత స్థాయిలో అక్కరకు రావటం లేదు. మరోవైపు విత్తనోత్పత్తి రాష్ట్రంలో విత్తనాల కల్తీ అనేది వ్యవస్థీకృతమైంది. విత్తన వ్యాపారులు నాణ్యతలేని విత్తనాలను యధేచ్ఛగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని నియంత్రించి, నిరోధించాల్సిన ప్రభుత్వం, వ్యవసాయశాఖ చేష్టలుడిగి చూస్తున్నాయి. మార్కెట్ కమిటీలు, వ్యవసాయ సహకార సంఘాల ద్వారా విత్తనాలను సరఫరా చేయటం ద్వారా ఈ కల్తీలను అరికట్టవచ్చు. సర్కారుకు ఒక్కపైసా భారం లేని పనిది. అయినా ఈ అంశంపై ప్రభుత్వాధినేతలు దృష్టి సారించకపోవటం శోచనీయం. ఈ క్రమంలో ఇప్పటికైనా అన్నదాతను కడగండ్ల నుంచి గట్టెక్కించేందుకు సత్వర చర్యలు చేపట్టాలి. వ్యవసాయ శాఖకు, వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చాలినన్ని నిధులు కేటాయించాలి. ముఖ్యంగా అకాల వర్షాలు, వడగండ్ల వానల సమయాల్లో వారిని కడగండ్ల నుంచి గట్టెక్కించాలి. మొన్నటి వానల వల్ల దెబ్బతిన్న రైతులను ఆదుకునేందుకు ప్రకటించిన పంట నష్ట పరిహారాన్ని వెంటనే అందించాలి. ఇది ఒక విధానంగా ఉండాలి. అప్పుడే రాష్ట్రంలో సాగు మరింత బాగుపడుతుంది.

# వివాదాల విరాగి.. కలహాల బేహారి



ఆధ్యాత్మికత, వ్యాపారం తరచూ కలిసిపోయే భారతదేశంలో రామ్‌దేవ్ బాబా అనే యోగ గురువు ఈ సమ్మేళనాన్ని అసాధారణంగా కలిపి, నడిపిన వ్యక్తి. పతంజలి బ్రాండ్ ద్వారా ఆయుర్వేద ఉత్పత్తులను హిందూ జాతీయవాదంతో ముడిపెట్టి, కోట్లాది మంది హృదయాలను ఆకర్షించిన వ్యక్తి. ఆయన, ఆధ్యాత్మిక బోధకుడి నుండి వివాదాస్పద వ్యాపారవేత్తగా మారిన ప్రస్థానం విమర్శలకు తావిచ్చింది. ఈ దేశంలో మెజారిటీ ప్రజలను మోసగించాలంటే కాషాయానికి మించిన వేషధారణ మరొకటి లేదు. అందుకే ఈ వ్యాపారవేత్త కాషాయం కట్టి, యోగా బాబా అవతారం ఎత్తి, ఇప్పుడు ఆయుర్వేదం ముసుగులో నాసిరకం ఔషధాలు తయారు చేసి అంతర్జాతీయ వ్యాపారవేత్తగా అవతారం ఎత్తాడు. అనేకసార్లు నకిలీ వస్తువుల జాబితాలలో సంబంధిత సంస్థలు రైడ్స్ చేసి పంతంజలి కల్తీ బాగోతాన్ని శాస్త్రీయంగా ప్రకటించారు. అయినా కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి, ఆర్ఎస్ఎస్ రాజకీయ పలుకుబడితో నెట్టుకొస్తున్నారు. తాజాగా, హందర్ద్ లాబొరేటరీస్‌కు చెందిన 'రూహ్ అఫ్జా' దక్షిణాసియా ముస్లిం సమాజాలతో ముడిపడిన ఒక పానీయంపై షర్బత్ జిహాద్ అనే వ్యాఖ్యలతో ఆయన మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. ఈ ఘటన, కొవిడ్- 19 సమయంలో నిరూపితం కాని ఔషధాలను ప్రచారం చేసిన ఆయన చరిత్రతో కలిసి, నీతిహీన వ్యాపార వ్యూహాలను బహిర్గతం చేస్తుంది. ఆ నాసిరకం ఔషధం కొవిడ్‌ను తగ్గిస్తుంది అని నిరూపితం కాని వ్యాపార ప్రకటనలు కేంద్ర వైద్యశాఖా మంత్రి సమక్షంలో, మరో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సమక్షంలో ప్రకటించారు. లక్షలాది కొవిడ్ రోగులు నమ్మి మోసపోయారు. అనేకులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. సుప్రీం కోర్టు గతంలో ఇలాంటి ఆధార రహిత తప్పుడు ప్రకటనల ప్రచారం పై రామ్ దేవ్ బాబాను, బాలకృష్ణను కూడా తీవ్రంగా మందలించినప్పటికీ, కోర్టుకు క్షమాపణలుచెప్పి తప్పించుకొనప్పటికీ, రామ్‌దేవ్ బాబా బుద్ధులు, పద్ధతులు మారలేదు. కోర్టులో కూడా యోగిగా (కాషాయ వస్త్రాలు ధరించి) కపట నీతినే అనుసరించారు. ఇలాంటి వేషధారుల ప్రభావం సమాజానికి ఎంతటి హాని కలిగిస్తుందో మాటల్లో చెప్పలేము. రామ్‌దేవ్ విజయం వివాదాల నీడలో పెరిగింది. పతంజలి ఉత్పత్తుల సామర్థ్యాన్ని అతిశయోక్తిలతో చూపించారు. వారి ఉత్పత్తులు సర్వరోగ నివారిణిగా వినియోగదారులను తప్పుదారి పట్టించారు. ఈ వ్యాపార ప్రకటనలపై ఆయన ఇతర ఉత్పత్తుల సంస్థల నుండి విమర్శలను ఎదుర్కొన్నారు. షర్బత్ జిహాద్ వివాదం కేవలం మార్కెటింగ్ లోపం కాదు. ఇది ఒక లోతైన సమస్య లక్షణం. మతాన్ని వ్యాపార లాభం కోసం ఆయుధంగా ఉపయోగించే రామ్‌దేవ్ చర్యలు భారతదేశ సామాజిక సామరస్యాన్ని చెడగొట్టేవిగా ఉంటాయి. ఆధ్యాత్మికత, రాజకీయాలు, వ్యాపారం మధ్య సున్నితమైన గీతలను మసకబార్చేవిగా ఉంటాయి. ప్రభావవంతమైన వ్యక్తుల నియంత్రణా అండదండలు ఉండటంతో గర్వం, నిర్లక్ష్యం, ఎవరూ ఏమీ చేయలేరు అనే ధీమా ఆయన ప్రవర్తనలో దృఢంగా పెరిగింది. సుప్రీం కోర్టు, ఢిల్లీ హైకోర్టు ఆయనను జవాబుదారీగా చేయడానికి చర్యలు తీసుకున్నప్పటికీ, ఇటువంటి చర్యలు సరిపోవు. ప్రకటనల నియంత్రణ, ద్వేషపూరిత ప్రసంగాలపై కఠిన శిక్షలు అవసరం. రామ్‌దేవ్ అనుచరులు కూడా ఆయన బోధనలు, విభజన చర్యల మధ్య వైరుధ్యాన్ని గుర్తించాలి. ఐక్యతను బోధించే గురువు విభజనను రెచ్చగొట్టడం ఆయన స్వంత వారసత్వాన్ని దెబ్బతీస్తుంది. రామ్‌దేవ్ కథ ఒక హెచ్చరిక. యోగ బోధకుడి నుండి వ్యాపార దిగ్గజంగా ఎదిగిన ఆయన భారతీయ సంప్రదాయం పట్ల గౌరవాన్ని ఉపయోగించి సామ్రాజ్యాన్ని నిర్మించారు. కానీ, తప్పుదారి ఆరోగ్య దావాలు, సామాజిక విభజన రాగాల ద్వారా ఆయన విశ్వసనీయతను కోల్పోయారు. రూహ్ ఆఫ్జా ఘటన కేవలం ఒక పానీయం వివాదం కాదుబీ ఇది నీతి గీతలను దాటిన ఒక వ్యక్తి జవాబుదారీతనం గురించిన ప్రశ్న. భారతదేశం తన సంక్లిష్ట గుర్తింపును నిర్వహిస్తున్న తరుణంలో, సమాజాన్ని ఉద్ధరించే నాయకులు అవసరం. రామ్‌దేవ్, తన కాషాయం ఆకర్షణీయతా ముసుగు ఉన్నప్పటికీ, దాని ప్రభావం జవాబుదారీతనాన్ని అధిగమించినప్పుడు ఏమవుతుందో చెప్పలేం. ఇంకా కోర్టు నుండి తుది తీర్పు రావాల్సి ఉంది.

# మానవత్వం పరిమళించిన వేళ..



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడి యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడులు జరగడం ఇప్పుడు కొత్తేమీ కాదు. కానీ ఈ దాడి కొన్ని అనూహ్య పరిణామాలకు అవకాశం కల్పించింది. ఉగ్రవాదులు ఒక మతం వారిని లక్షంగా చేసుకుని భయాందోళనలు కలిగించడానికి బీభత్సాన్ని సృష్టించారు. హిందువులను, ముస్లింలను వేరు చేసి, అలాగే పురుషులను, మహిళలను వేరు చేసి ఊచకోతకు పాల్పడ్డారు. ఇస్లాంపై నమ్మకం ఉందని కలిమా సంస్మరించమన్నారు. అలా చేసిన వారిని విడిచిపెట్టారు. ఇది పాకిస్థాన్ అండదండలతో లష్కరే ఇ తొయిబా ప్రేరణతో ది రెసిస్టెన్స్ ఫ్రంట్ అనే ఉగ్రమూక సాగించిన దాడి. ఇది భారత్‌కు ఒక ప్రమాద హెచ్చరిక. భారతీయులకు భారతీయులే శత్రువులు అయ్యేలా చేయడం, భయం, ద్వేషం పుట్టించి భారత్‌ను వర్గాలుగా విభజించడం, పర్యాటకులకు భయం కలిగించడం ప్రధాన ఉద్దేశాలుగా ఉగ్రతోడేళ్లు తమ మారణకాండ సాగించాయి. కానీ వారు అనుకున్నట్టు పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులకు స్థానికులు ఎవరూ భయపడలేదు. పైగా కులమతాలకు అతీతంగా అంతా ఏకమై బాధితులను ఆదుకున్నారు. వారికి సంఘీభావం ప్రకటించారు. ఉగ్రదాడికి నిరసనగా వ్యాపారాలు, ఇతర సంస్థలు మూతపడ్డాయి. ఇదివరకెన్నడూ లేనంతగా ఉగ్రవాదులను ద్వేషించే పరిస్థితి ఏర్పడింది. మానవత్వం పరిమళించింది. పహల్గాంలోని బైసరన్ వ్యాలీలో ఎక్కడైతే ఉగ్రదాడి జరిగిందో అక్కడ స్థానిక కశ్మీర్ ముస్లింలు గాయపడిన పర్యాటకులను తక్షణం ఆదుకున్నారు. అక్కున చేర్చుకుని వారికి ఆశ్రయం కల్పించారు. గాయపడిన కొందరిని ఎత్తైన కొండలపై నుంచి కిందకు మోసుకెళ్లి వైద్య చికిత్స అందించారు. స్వస్థలాలకు వెళ్లాలనుకునే వారికి రవాణా సౌకర్యం కల్పించారు. 20 ఏళ్ల పోనీగైడ్ సయ్యద్ అదిల్ హుస్సేన్ షా, తన కుటుంబానికి తానే ఆధారం. ఒక పర్యాటకుడిని కాపాడడానికి తాను తెగించి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ధైర్యసాహసాలు ఒక్కటే చాలు విద్వేషపూరిత మృగత్వాన్ని చీల్చి చెండాడడానికి. విద్యావేత్త దేబవిష్ భట్టాచార్య ఉగ్రవాదుల తుపాకీ గురి నుంచి బయటపడ్డారు. ఉగ్రవాదులు ఆదేశించినట్టుగానే కలిమా జపించి ప్రాణాలు దక్కించుకున్నారు. తనను రక్షించిన స్థానికుల ధైర్యసాహసాలను ఆయన పదేపదే ప్రశంసించారు. తమ పోనీ గైడ్ తమను వెతుక్కుంటూ వచ్చి తీసుకెళ్లాడని ఆయన గుర్తు తెచ్చుకున్నారు. ఈ మానవత్వ సహాయ సంఘటనలు వింటుంటే మనల్ని ఆప్యాయత, మానవత్వాలతో కట్టి పడేస్తాయి. భారత దేశంలో జీవిస్తున్న సౌభ్రాతృత్వ మూలాలను తెలియజేస్తాయి. ఏప్రిల్ 23న కశ్మీర్ అంతా బంద్ అయింది. అది భయంతో కాదు. బాధితులకు సంఘీభావం తెలియజేయడానికి. కశ్మీర్‌లోని పొలాలు పంట చేతికి రాకముందే కోతకు గురవుతున్నాయి. ప్రతికూల వాతావరణం వల్ల కాదు. హింసాకాండ మళ్లీ ఎదురవుతుందన్న భయంతోనే అలా చేస్తున్నారు. ఏం జరిగినా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నామని స్థానికులు ధైర్యంగా చెబుతున్నారు. కానీ కొందరు ముస్లింలపై శత్రుత్వం చూపిస్తున్నారు. ఉగ్రవాదులు ముస్లింలను విడిచిపెట్టి మిగతా మతాల వారిని ఊచకోత కోసారు కాబట్టి ముస్లింలే ఈ హింసాకాండకు ప్రేరేపిస్తున్నారని మతోన్మాదంతో పేట్రేగిపోతున్నారు.మతోన్మాదం అంటే దేశభక్తి కాదు. ఇది ధైర్యం ముసుగులో ఉన్న పిరికితనం. ఈ ఉన్మాదం లోపలి నుంచి మనిషిని బలహీనపరుస్తుంది. దీనికి ఏమాత్రం మొగ్గు చూపినా ఎవరైతే భారత్‌ను ముక్కలు ముక్కలుగా చేయాలనుకుంటున్నారో, ఎవరైతే ప్రపంచ వేదికపై భారత్ తడబాటు చెందాలని ఆకాంక్షిస్తున్నారో అలాంటి తీవ్రవాద, ఉగ్రవాద తోడేళ్ల చేతుల్లోకి పరిస్థితి వెళ్లిపోతుంది. అందుకనే ఈ కష్టసమయంలో అందరం భారతీయులం, ఒకేమాటపై, ఒకే బాటపై ముందుకు సాగి ఉగ్రవాదులను తరిమికొడదాం అన్న దృఢసంకల్పంతో ఐక్యతా భావాన్ని పెంపొందించుకోవాలి. జాతీయ బలం అంటే ఆగ్రహం మాత్రమే కాదు. ఒకదేశం కేవలం సరిహద్దులకే పరిమితం కాదు. న్యాయానికి, కరుణకు, ఐక్యతకు కట్టుబడి ఉంటుందన్న వాస్తవాన్ని పహల్గాం సంఘటన కళ్లముందు సాక్షాత్కరింపచేసింది. అయితే డెహ్రాడూన్ వంటి ప్రాంతాల్లో కశ్మీర్ ముస్లిం విద్యార్థులపై ద్వేషం కక్కుతూ బెదిరింపులు రావడం అత్యంత శోచనీయం. ఆ ప్రాంతం లోని సామాజిక మాధ్యమాలు కూడా ద్వేషం ప్రచారం చేశాయి. పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని సంబంధిత బాధ్యులపై కేసులు నమోదు చేశారు. ఇలాంటి ఫిర్యాదులే ఇతర ప్రాంతాల నుంచి కూడా రావడం గమనార్హం. ఇలాంటి సంఘటనలను వ్యతిరేకించకుండా కేవలం మతం కారణంతో కశ్మీర్ ముస్లిం విద్యార్థులను టార్గెట్ చేస్తే ఉగ్రవాదులకు మనకూ తేడా ఏమిటి? అన్న ప్రశ్న కూడా ఎదురవుతోంది. డెహ్రాడూన్‌ను కశ్మీరీ ముస్లిం విద్యార్థులు విడిచిపెట్టకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిస్తూ ఒక వీడియో విడుదలైంది. ఈ విధంగా బెదిరించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసులు పెట్టినంత మాత్రాన ఈ ద్వేషభావాలు సమసిపోవు. వారిలో జాతీయ భావం, దేశభక్తి నెలకొనే చర్యలు అవసరం. కేవలం ఒక మత విశ్వాసాన్ని బట్టి ప్రజలను కళంకం చేయడమంటే దేశం మొత్తం మీద కశ్మీరీ ముస్లింలను అవమానించడమే అవుతుంది. ఈ విషయంలో తనిఖీ చేసుకోకపోతే దేశంలో మరింత తీవ్రమైన మత ఉద్రిక్తతకు దారి తీయవచ్చు. అది ఉగ్రవాద కట్టడి చర్యల నుంచి, పాక్ దురాక్రమణ నివారించే యత్నాల నుంచి దృష్టిని మళ్లిస్తుంది. పాకిస్థాన్ మిలిటరీ, పాక్ నాయకత్వం, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌తోసహా హిందువులు, ముస్లింలు భిన్నధ్రువాలని ద్విజాతి సిద్ధాంతాన్ని తెరపైకి తెస్తున్నారు. ఈ క్లిష్ట సమయాల్లో దేశ భద్రత కోసం, రక్షణ కోసం మనల్ని ఏకం చేసేది ఏమిటన్నది ఆలోచించాలి.